# సెలబ్రిటి క్లబ్ లో త్రివర్ణ పతాక

# రంగులతో వంటకాలు




జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP

మంగళవారం 27, జనవరి 2026 | www.prajajyothinews.com | పేజీలు :10




# ఇందిరమ్మ రాజ్యంలో

# మాటంటే మాటే..

**ఇందిరమ్మ లబ్ధిదారులకు సిమెంటు సంచులు అందజేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..**

**- నందిగామ మండలం ఈదులపల్లిలో కార్యక్రమం..**

**- ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఎమ్మెల్యే శంకర్**

నందిగామ, జనవరి 26(ప్రజాజ్యోతి): ఇందిరమ్మ రాజ్యంలో మాట్లాడితే మాటే.. ప్రజల కు ఏది చెప్తాము అదే చేస్తాం.. ఇప్పటిదాకా నిరుపేదలకు ఇల్లు ఇచ్చిన ఘనత ఒక్క కాంగ్రెస్ పార్టీకి మాత్రమే దక్కింది.. అని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. నందిగామ మండలం ఈదులపల్లి గ్రామంలో 22 మంది ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులకు ఒక్కొక్కరికి 20 చొప్పున సిమెంట్ బ్యాగులను ఆయన అందించారు. గతంలో లబ్ధిదారులకు ఇచ్చిన మాట ప్రకారం ఆయన మాట నిలబెట్టుకున్నారు. ఇందిరమ్మ గృహాలు పటిష్టంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గతంలో ఇందిరాగాంధీ హయాంలో నిరుపేదలకు

వివరాలు3లో..

# అశోక్ ఎన్ క్లేవ్ పార్క్ ని ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే..




కాప్రా, జనవరి 26 (ప్రజాజ్యోతి) కాప్రా సర్కిల్ పరిధిలోని వార్డు నెం. 1, అశోక్ ఎన్‌క్లేవ్ పార్క్ నీ స్థానిక కార్పొరేటర్ స్వర్ణ రాజు శివమణితో కలిసి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఘనంగా ప్రారంభించారు. గణతంత్ర వేడుకల్లో పాల్గొన్న ఆయన జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ప్రాంత ప్రజలకు మెరుగైన సదుపాయాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని, పార్కుల అభివృద్ధితో పర్యావరణ పరిరక్షణతో పాటు ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణం అందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు బైరీ నవీన్ గౌడ్, సీనియర్ బిఆర్ ఎస్ నాయకులు, కాలనీ వాసులు, ,స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

వివరాల2లో..

# సైబరాబాద్ లో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**-సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎం రమేష్ ఐపీఎస్**

శేరిలింగంపల్లి, జనవరి 26 (ప్రజాజ్యోతి): సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్?లో సోమవారం 26.01.2026, 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎం. రమేష్, ఐపీఎస్., జాతీయ జెండాను ఆవిష్కరించి, స్వాతంత్ర్య సమరయోధుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. గణతంత్ర దినోత్సవ వేడుకలకు హాజరైన పోలీస్ సిబ్బందికి శుభాకాంక్షలు

4లో..

# సేవలకు దక్కిన పథకం




మేడ్చల్, జనవరి 26( ప్రజాజ్యోతి): తన సేవలను గుర్తించి ఉన్నతాధికారులు గణతంత్ర దినోత్సవం సందర్భంగా మెరిటోరియస్ అవార్డును తనకు అందజేయడం గర్వకారణంగా ఉందని మేడ్చల్ డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ కిరణ్ అన్నారు. సోమవారం మేడ్చల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ సంబరాలలో భాగంగా జిల్లా పరిధిలోని పలు విభాగాలకు చెందిన అధికారుల అత్యుత్తమ సేవలను గుర్తించి మెరిటోరియస్ అవార్డులను ప్రధానం చేశారు. మేడ్చల్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తూ పలు కీలక కేసులను దర్యాప్తు చేసి బాధితులకు న్యాయం చేకూరుస్తున్న డిఐ కిరణ్ ను మెరిటోరియస్ అవార్డుకు ఎంపిక చేశారు. గణతంత్ర దినోత్సవ సంబరాల వేదిక ద్వారా కలెక్టర్ మను చౌదరి, మల్కాజ్గిరి డిసిపి శ్రీధర్ చేతుల మీదుగా డిఐ కిరణ్ మెరిటోరియస్ అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా డిఐ కిరణ్ మాట్లాడుతూ.

4లో..

# ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

## నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్

**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి**నాగోల్ డివిజన్ పరిధిలోని గణతంత్ర దినోత్సవ వేడుకలు దేశభక్తి ఉత్సాహంతో ఘనంగా జరిగాయి వివిధ కాలనీలల్లో, ప్రధాన కూడళ్లలో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్ స్వయంగా మువ్వన్నెల జాతీయ జెండాను వివిధ కాలనీలో ఆవిష్కరించారుఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రతి కాలనీలలో ప్రజల ఉత్సాహం ఉరకలేసిందని, దేశభక్తి నినాదాలు మార్మోగాయని ఉన్నారు స్వేచ్ఛా విలువ, ఐక్యత , యువతలో దేశభక్తి పట్ల అవగాహన పెంపు గురించి ప్రేరణాత్మక సందేశం అందించారు. మువ్వన్నెల జెండా నీడన, రాజ్యాంగ స్ఫూర్తితో ముందుకు సాగుతున్న తోటి భారతీయులందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారుఈ కార్యక్రమంలో ఆయా కాలనీల సంక్షేమ సంఘం సభ్యులు, డివిజన్ అధ్యక్షులు పంగ శ్రీకాంత్ , బీజేవైఎం అధ్యక్షులు వినోద్ యాదవ్, బిజెపి నాయకులు,పద్మ



రెడ్డి,వస్పరి మల్లేష్,సిద్ధల ఐలయ్య ,పాల్వాయి సంజీవరెడ్డి,డప్పు రాజు,రావుల శ్రీనివాస్,పంగ శ్యామ్,నరేందర్ రెడ్డి,శ్రీనివాస్, విజయ్ శంకర్,రాము గౌడ్,సంతోష్,శివ కుమార్,గోపాల్ శర్మ,మునిందర్ ,మహేందర్ తదితరులు పాల్గొన్నారు

# అశోక్ ఎన్‌క్లేవ్ పార్క్‌ని ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే..




**కాప్రా, జనవరి 26 (ప్రజాజ్యోతి)** కాప్రా సర్కిల్ పరిధిలోని వార్డు నెం. 1, అశోక్ ఎన్‌క్లేవ్ పార్క్ నీ స్థానిక కార్పొరేటర్ స్వర్ణ రాజు శివమణితో కలిసి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఘనంగా ప్రారంభించారు. గణతంత్ర వేడుకల్లో పాల్గొన్న ఆయన జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ప్రాంత ప్రజలకు మెరుగైన సదుపాయాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని, పార్కుల అభివృద్ధితో పర్యావరణ పరిరక్షణతో పాటు ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణం అందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు బైరీ నవీన్ గౌడ్, సీనియర్ బిఆర్ ఎస్ నాయకులు, కాలనీ వాసులు, ,స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 77వ గణతంత్ర వేడుకలు

## - గోపాల్ ముదిరాజ్ మాధవ్ నగర్ కాలనీ అధ్యక్షులు



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి**మాధవ్ నగర్ కాలనీ కమిటీ హాల్లో జరిగినటువంటి భారతదేశపు 77 వ గణతంత్ర వేడుకలు ఘనంగా జరిపారు ఈ సందర్భంగా కాలనీ అధ్యక్షులు గోపాల్ ముదిరాజ్. మాట్లాడుతూ కాలనీ వాసుల అందరికీ 77వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆగస్టు 1947 ఆగస్టు 15న బ్రిటిష్ పాలన నుండి స్వాతంత్రం పొందినప్పటికీ మనకంటూ ఒక సొంత చట్టం రాజ్యాంగం ఏర్పడింది 1950 జనవరి 26న రోజున మన దేశం గణతంత్ర రాజ్యాంగ అవతరించిందని వారు ఈ సందర్భంగా అన్నారు ఎంతోమంది త్యాగదనుల ఫలమే మనకు గణతంత్ర దినోత్సవం అన్నారు డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ నేతృత్యంలో రూపొందించబడిన మన రాజ్యాంగం ప్రపంచంలోనే అతి పెద్ద లిఖిత రాజ్యాంగం కోట్లాది భారతీయులు స్వేచ్ఛ సమానత్వం మరియు న్యాయానికి సజీవ సాక్ష్యం అని కుల మత వర్గ విభేదాలు లేకుండా ప్రతి పౌరుడు సమాన హక్కులతో కల్పించబడిన పవిత్రమైన గ్రంథం మన రాజ్యాంగం అని అన్నారు దేశ అభివృద్ధిలో మన వంతు పాత్ర పోషించినప్పుడే రాజ్యాంగ ఆశయాలను నెరవేర బడతాయని అన్నారు యువత ఎప్పుడు సన్మార్గంలో ఉండాలని దేశభక్తి ఉండాలని ప్రతి ఒక్కరూ ఆదర్శప్రాయమైన ఆశలతో ఆశయాలతో ముందుకు వెళ్లాలని అన్నారు అనంతరం మద్ది కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ 1950 జనవరి 26 రాజ్యాంగం ఆమోదించడంతో దేశం నిజమైన స్వపరిపాలన ప్రజాస్వామ్య రిపబ్లిక్ గా మారిందని అన్నారు ఈ కార్యక్రమంలో మాధవ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు గోపాల్ ముదిరాజ్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ప్రణీత్ ట్రెజరర్ రమా విజయ సేనారెడ్డి లక్ష్మణ్ యాదవ్ రాజేష్ యాదవ్ నాగేశ్వరరావు గుప్తా శ్రీకాంత్ గుప్తా మాజీ అధ్యక్షులు హనుమంత్ రెడ్డి మునుకుంట్ల వెంకటరెడ్డి గోగిరెడ్డి అంజిరెడ్డి కసిరెడ్డి శేఖర్ రెడ్డి మోహన్ రెడ్డి కొండల్ రెడ్డి పురుషోత్తం రెడ్డి విక్రం రాజు గోవర్ధన్ రెడ్డి గోగు శేఖర్ రెడ్డి ముత్యాలు ఈశ్వర్ గారు నారాయణరెడ్డి రాజారెడ్డి కృష్ణమూర్తి పాండయ్య చంద్రమౌళి మూర్తి యాదవ్ సంయుక్త కార్యదర్శి ముత్యాల పుష్పమ్మ మైనంపాటి వీణరెడ్డి అమల ప్రీతి కల్పన విజయలక్ష్మి మరియు కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ యొక్క కార్యక్రమాన్ని జయప్రదం చేశారు సంక్రాంతి పండుగ సందర్భంగా మహిళా సోదరిమణులకు ముగ్గుల పోటీల్లో గెలుపొందిన వారికి ఎస్. కె ఫౌండేషన్ చైర్మన్ శ్రీమతి మద్ది సురేఖ కర్ణాకర్ రెడ్డి 50 మందికి వారి చేతుల మీదగా బహుమతులు అందజేశారు

# ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ సంబరాలు బిఆర్ఎస్ సీనియర్ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** గణతంత్ర దినోత్సవం సందర్భంగా చైతన్యపురి డివిజన్ లోని ఫణిగిరి కాలనీ ఆదర్శ ఫౌండేషన్ అనాథ పిల్లల సమక్షంలో బిఆర్ఎస్ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి జెండావిష్కరణ ఘనంగా నిర్వహించినారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతోమంది త్యాగదనుల ఫలమే మనకు ఈ గణతంత్ర దినోత్సవం అన్నారు డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ నేతృత్వంలో రూపొందించబడిన మన రాజ్యాంగం ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగం అని అన్నారు కోట్లాది భారతీయులు స్వేచ్ఛ సమానత్వం మరియు న్యాయానికి సజీవ సాక్ష్యం కుల మత వర్గ విభేదాలు లేకుండా ప్రతి పౌరుడు సమాన హక్కులతో కల్పించబడిన పవిత్ర గ్రంథం మన రాజ్యాంగం అని అన్నారు అనంతరం పిల్లలకు బిస్కెట్స్, చాకలెట్స్, మిఠాయిలు పంచారు ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు అజయ్, కాలనీ సభ్యులు నరేందర్ రెడ్డి, ఫౌండేషన్ నిర్వాహకులు ఫాతిమా, ప్రదీప్,కాలనీ సభ్యులు స్వామి, కనకరాజు, శ్రీనివాస్,అంజి,లక్కీ,గణేష్ నాయకులు జలంధర్,పులి కిరణ్, నరేష్,శ్రీధర్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# పట్నం మహేందర్ రెడ్డి ఆస్పత్రిలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

## - జెండా ఆవిష్కరించిన ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి

**చేవెళ్ల జనవరి 26(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలోని డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి జనరల్ ఆసుపత్రి వైద్య కళాశాలలో 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. గణతంత్ర వేడుకలకు ముఖ్యఅతిథిగా ప్రభుత్వ చీఫ్ విఫ్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... స్వాతంత్ర్య ఉద్యమ స్ఫూర్తితో నిర్మించిన భారత రాజ్యాంగ సూత్రాలు లక్ష్యాలను మహనీయులు కలలుగన్న విధంగా అమలు పరచుకొని ప్రపంచంలోనే భారతదేశాన్ని అద్భుతమైన శక్తిగా తీర్చిదిద్దుదామన్నారు. గాంధీ డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ లాంటి వారి కలలను సాకారం చేస్తూ యువత తమ భవిష్యత్తును దేశ భవిష్యత్తును నిర్మించుకునేలా క్రమశిక్షణతో కార్యాచరణతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. రోడ్డు ప్రమాదాలు జరిగిన సందర్భాల్లో అలాగే అనారోగ్యంతో వచ్చే పేదవారికీ మహేందర్ రెడ్డి జనరల్ ఆస్పత్రి వైద్యులు చేస్తున్న సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జోయారాణీ, అకాడమిక్ డైరెక్టర్ గౌరీ, మెడికల్ సూపరి



ంటెండెంట్ రామకృష్ణ రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ రాజేశ్వరరావు ఏజీఎం రవి వర్మ, వినోద్ రెడ్డి, మల్లారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వీరేందర్ రెడ్డి, మున్సిపల్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, రఘువీర్ రెడ్డి, కేసారం, ప్రతాపరెడ్డి, రమేష్, మాజీ ఎంపిటిసి గుండాల రాములు, మొయినాబాద్ నేతలు మహేందర్రెడ్డి, కంజర్ల ప్రకాష్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పీర్జాదిగూడలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

## - జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి

**మేడిపల్లి (ప్రజా జ్యోతి) :** 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని జిహెచ్ఎంసి పరిధిలోని బోడుప్పల్ సర్కిల్ పీర్జాదిగూడలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. బీఆర్ఎస్ పార్టీ



కార్యాలయంలో పార్టీ ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ పతాక ఆవిష్కరణ కార్యక్రమంలో మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం పార్టీ ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రజలకు ఇచ్చిన హక్కులు, బాధ్యతలు మన ప్రజాస్వామ్యానికి బలమైన పునాది అని తెలిపారు. రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడుకుంటూ సామా ఓజిక న్యాయం, సమానత్వం కోసం ప్రతి ఒక్కరూ కలిసి పనిచేయాలని పిలుపు నిచ్చారు. తదుపరి బోడుప్పల్ సర్కిల్ కార్యాలయంలో డిప్యూటీ కమిషనర్ శైలజ ఆధ్వర్యంలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకలలో పాల్గొన్న మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి అధికారులు, సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే పీర్జాదిగూడ పరిధి లోని వివిధ కాలనీలలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకలలో పాల్గొని ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ, సమాజ అభివృద్ధిలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం ఎంతో అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు కొల్తూరి మహేష్, దొంతిరి హరిశంకర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఏనుగు మనోరంజన్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు నిర్మల, సీనియర్ నాయకులు జావీద్ ఖాన్, యూత్ అధ్యక్షులు ప్రభు, ఆంజనేయులు, గడీల జగన్ రెడ్డి, బాలరాజు, వరికల శ్రీనివాస్, శ్యామల సాయిలు, శ్యామల నర్సింహా, శ్యామల శ్రీనివాస్, ప్రవీణ్ రెడ్డి, అశోక్, అక్షిత్, రాంరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, అమర్ పటేల్, సత్యం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 77వ గణతంత్ర వేడుకలు

**మేడిపల్లి (ప్రజా జ్యోతి) :** 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని జిహెచ్ఎంసి పరిధిలోని బోడుప్పల్ సర్కిల్, ఐఐసిటి కాలనీ ఉప్పల్ బిల్డర్స్ అసోసియేషన్ కార్యాలయంలో జాతీయ జెండా పతాక ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఉప్పల్ బిల్డర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఆకుల సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అధ్యక్షులు ఆకుల సత్యనారాయణ మాట్లాడుతూ రాజ్యాంగం ఇచ్చిన స్వేచ్ఛ, హక్కులు ప్రతి పౌరునికి గర్వకారణమని, వాటిని కాపాడుకోవడం మన అందరి బాధ్యత అని తెలిపారు. దేశాభివృద్ధి కోసం సమాజంలోని ప్రతి వర్గం ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పద్మారెడ్డి, చైర్మన్ కరుణాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సతీష్ రెడ్డి, కోశాధికారి మురళి, ఉపాధ్యక్షులు జనార్దన్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, జాయింట్ సెక్రటరీలు సత్యనారాయణ రెడ్డి, రాజేష్ రెడ్డి, నరసింహ రెడ్డి, కార్యవర్గ సభ్యులు, అసోసియేషన్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**- ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవి రెడ్డి సుధీర్ రెడ్డి**



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎల్.బి.నగర్ నియోజకవర్గంలో శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ఎల్బీనగర్ నియోజక వర్గంలోని పలు డివిజన్లలో ఘనంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వేడుకల్లో పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మాట్లాడుతూ భారత రాజ్యాంగం మనకు సమానత్వం, స్వేచ్ఛ, న్యాయం అనే విలువలను అందించిందని పేర్కొన్నారు. రాజ్యాంగ స్ఫూర్తితో ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడం ప్రతి పౌరుని బాధ్యత అని తెలిపారు. దేశ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. వేడుకల అనంతరం దేశ స్వాతంత్ర్యం మరియు గణతంత్ర సాధనకు ప్రాణత్యాగం చేసిన మహనీయులకు ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు

# అంబేద్కర్ రాజ్యాంగమే మనకు శ్రీరామరక్ష..

**- మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాపరెడ్డి..**

**- భాగ్యనగర్ కాలనీ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలు**



**నందిగామ, జనవరి 26(ప్రజాజ్యోతి):** భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ అందించిన రాజ్యాంగమే మన దేశానికి శ్రీరామరక్ష అని మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాపరెడ్డి అన్నారు. పట్టణంలోని భాగ్యనగర్ కాలనీ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈరోజు ప్రతి ఒక్కరు స్వేచ్ఛగా జీవించగలుగుతున్నారంటే అది ప్రజాస్వామ్యం రాజ్యాంగం ద్వారా మనకు ఇచ్చిన హక్కు అని ఆయన పేర్కొన్నారు. మాజీ మున్సిపల్ చైర్మన్ అగునూరు విశ్వం, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కొంకళ్ళ చెన్నయ్య, గ్రంథాలయ కోశాధికారి కత్తి చంద్రశేఖర అప్ప, నేతలు ఖదీర్, తంగేడి పల్లి శంకర్, మేకల వెంకటేష్, ప్రవీణ్ గౌడ్, జంగయ్య, శివ ముదిరాజ్, శ్రీపాల్ రెడ్డి, సురేందర్ గౌడ్, సాయి, బాస వరలక్ష్మి, సౌజన్య, సుదర్శన్ , పాండురంగారెడ్డి, శశిధర్, ప్రశాంత్ రెడ్డి, అనిల్ కుమార్, వేణుగోపాల్, వెంకటయ్య, సాయి, పసుపుల సత్యం తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ పరిరక్షణకు కృషి చేయాలి

**- డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కాంచన లత**

**- ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు**



**చేవెళ్ల జనవరి 26(ప్రజా జ్యోతి):** రాజ్యాంగ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని చేవెళ్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కాంచన లత అన్నారు. 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను చేవెళ్లలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కాంచన లత పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. జాతీయ పతాకావిష్కరణ అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ... భారత రాజ్యాంగ విలువలు ప్రజాస్వామ్య స్ఫూర్తిని విద్యార్థులు ఆచరణలోకి తీసుకురావాలన్నారు. దేశ అభివృద్ధికి యువత బాధ్యతయుతంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. గణతంత్ర దినోత్సవ సందర్భంగా కళాశాలలో విద్యార్థుల దేశభక్తి గీతాలు ప్రసంగాలు సంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు బోధ నేతల సిబ్బంది విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు.

# బృందావన్ కాలనీ అధ్యక్షుడిగా పారంద మహేష్ విజయ దుందుభి

**అబ్దుల్లాపూర్ మెట్టు జనవరి 26 (ప్రజాజ్యోతి)** ఎల్బీనగర్ నియోజకవర్గం లెక్చరర్స్ కాలనీ డివిజన్ పరిధిలోని బృందావన్ కాలనీ సంక్షేమ సంఘం ఎన్నికల్లో యువ నాయకుడు పారంద మహేష్ విజయ దుందుభి మోగించారు. కాలనీ సంక్షేమ సంఘానికి నిర్వహించిన ఎన్నికల బరిలో పారంధ మహేష్,ఎర్ర మహేందర్ బరిలో నిలవడం జరిగింది. ఈ ఎన్నికల్లో పారంద మహేష్ కు 88 ఓట్లు రాగా,తన ప్రత్యర్థి ఎర్ర మహేందర్ కు 64 ఓట్లు వచ్చాయి. 24 ఓట్ల మెజార్టీతో పారంద మహేష్ గెలుపొందినట్లుగా ఎన్నికల సంఘం నాయకులు ప్రకటించారు. ఈ సందర్భంగా బృందావన్ కాలనీ నూతన అధ్యక్షుడు పారంద మహేష్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఓటు వేసి గెలిపించిన కాలనీవాసులకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. కాలనీవాసుల నమ్మకాన్ని నిలబెట్టుకునేలా కాలనీలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు. కాలనీలో ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువచ్చే పరిష్కరించేందుకు కృషి



చేస్తానన్నారు. నాయకుడిగా కాకుండా సేవకుడిగా ఉంటూ అందరి ఆశీర్వాదంతో ముందుకు వెళతానన్నారు. బృందావన్ కాలనీ సంక్షేమమే తనకు ముఖ్యమన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు పాల్గొన్నారు.

# ఓల్డ్ బోయినిపల్లిలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**బోయినపల్లి, జనవరి 26.(ప్రజా జ్యోతి):** దేశ 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఓల్డ్ బోయినిపల్లి డివిజన్?లో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఓల్డ్ బోయినిపల్లి డివిజన్ భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో, ఓల్డ్ బోయిన పల్లి చౌరస్తా, హెచ్ఏఎల్ పార్క్, హరిజన బస్తీ, అంజయ్య నగర్ తదితర ప్రాంతాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు. జాతీయ జెండా ఎగురవేసి జాతీయ స్వాతంత్ర్య సమరయోధులు, అమర వీరులను స్మరించుకు ంటూ వారి త్యాగాలకు ఘన నివాళులు అర్పించారు. అలాగే భారత రాజ్యాంగ నిర్మాతలను స్మరించుకుంటూ, వారి ఆలోచనలను ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని నేతలు పేర్కొన్నారు. రాజ్యాంగ ఫలాలు చిట్టచివరి ప్రతి భారతీయుడికి అందాలనే సంకల్పంతో అంత్యోదయ భావనను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. అనంతరం శ్రీ దర్శన్ పాఠశాల యాజమాన్యం పిలుపు మేరకు పాఠశాలను సందర్శించిన నాయకులు, చిన్నారులకు మెమొంటోలు, సర్టిఫికెట్లు అందజేశారు. విద్యార్థుల్లో దేశభక్తి భావ నను పెంపొందించడమే లక్ష్యంగా ఇటువంటి కార్యక్రమాలు అవసరమని తెలివారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు ఏనుగుల తిరుపతి, సత్యమూర్తి, వేణుగోపాల్ రెడ్డి, శేఖర్, అంజన్న, వెంకటేష్, రమేష్, హర్జీత్ సింగ్, సందీప్, అశోక్, మల్లేష్, రాజు, వరుణ్, సంపత్, అరుణ్, శ్రీకాంత్, నర్సింహా, ప్రమోద్, మల్లికార్జున్, బబ్లు, సాయి తదితరులు పాల్గొన్నారు. పార్టీ నాయకులతో పాటు పాత్రికేయ మిత్రులు కూడా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఇందిరమ్మ రాజ్యంలో మాటంటే మాటే..

**- ఇందిరమ్మ లబ్ధిదారులకు సిమెంటు సంచులు అందజేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..**

**- నందిగామ మండలం ఈదులపల్లిలో కార్యక్రమం..**

**- ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఎమ్మెల్యే శంకర్**

**నందిగామ, జనవరి 26(ప్రజాజ్యోతి):** ఇందిరమ్మ రాజ్యంలో మాట్లాడితే మాటే.. ప్రజల కు ఏది చెప్తాము అదే చేస్తాం.. ఇప్పటిదాకా నిరుపేదలకు ఇల్లు ఇచ్చిన ఘనత ఒక్క కాంగ్రెస్ పార్టీకి మాత్రమే దక్కింది.. అని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. నందిగామ మండలం ఈదులపల్లి గ్రామంలో 22 మంది ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులకు ఒక్కొక్కరికి 20 చొప్పున సిమెంట్ బ్యాగులను ఆయన అందించారు. గతంలో లబ్ధిదారులకు ఇచ్చిన మాట ప్రకారం ఆయన మాట నిలబెట్టుకున్నారు. ఇందిరమ్మ గృహాలు పటిష్టంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గతంలో ఇందిరాగాంధీ హయాంలో నిరుపేదలకు ఇల్లు నిర్మించి ఇచ్చే కార్యక్రమం ప్రారంభమైందని, తరువాత రాష్ట్రంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని గుర్తు చేశారు. ఇప్పుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



ఆధ్వర్యంలో కూడా ఈ కార్యక్రమం గ్రామ గ్రామాన విజయవంతంగా కొనసాగుతుందని ఈ సందర్భంగా ఆయన అన్నారు. భవిష్యత్తులోనూ లబ్ధిదారులందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పటిష్టత విషయంలో ఎటువంటి రాజీ ఉండదని ఆయన స్పష్టం చేశారు. నిరుపేదలను గృహప్రవేశం చేయించడం తనకు ఎంతో సంతోషంగా ఉందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

# ఖానాపూర్‌లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**- గ్రామ పంచాయతీ వద్ద జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన సర్పంచ్ అనిత శ్రీనివాస్**



**తలకొండపల్లి జనవరి26 (ప్రజాజ్యోతి):** దేశ పౌరులందరికీ అన్ని రంగాల్లో సమాన అవకాశాలు దక్కుతున్నాయి అంటే అది రాజ్యాంగం కల్పించిన గొప్పతనమేనని ఖానాపూర్ సర్పంచ్ అనిత శ్రీనివాస్ అన్నారు. సోమవారం మండలంలోని ఖానాపూర్ గ్రామంలో పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ అనితా శ్రీనివాస్ గ్రామ పంచాయతీ పాలకవర్గంతో పాటు నాయకులతో కలిసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జనగణమనతో జాతీయ పతాకానికి అభి వందనాలు చేసారు. గ్రామంలోని ప్రాథమిక ,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకలలో వారు పాల్గొని ఏంఈఓతో కలసి విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ అనిత శ్రీనివాస్ మాట్లాడుతూ.. అతి పెద్ద ప్రజాస్వామ్య దేశాల్లో మన రాజ్యాంగానికి ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. భారత రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సేవలను స్మరించుకుంటూ రాజ్యాంగ విలువలు,పౌర హక్కులు,కర్తవ్యా లు,ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని వారు అన్నారు. దేశ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని వారు పిలుపునిచ్చారు. ప్రపంచంలోనే అతిపెద్ద లిఖితపూర్వక రాజ్యాంగం గల దేశం భారతదేశంమని వారు కొనియాడారు. దేశ సమగ్రతను ప్రతి ఒక్కరు కాపాడాలని అప్పుడే దేశ గౌరవం పెరుగుతుందని వారు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పాలకవర్గం,గ్రామ పెద్దలు,నాయకులు యువకులు,మహిళలు తదితరులున్నారు.



# సైబరాబాద్ లో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

### - సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎం రమేష్ ఐపీఎస్



**శేరిలింగంపల్లి, జనవరి 26 (ప్రజాజ్యోతి):** సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్?లో సోమవారం 26.01.2026, 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎం. రమేష్, ఐపీఎస్., జాతీయ జెండాను ఆవిష్కరించి, స్వాతంత్ర్య సమరయోధుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. గణతంత్ర దినోత్సవ వేడుకలకు హాజరైన పోలీస్ సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. 1947 ఆగస్టు 15న ఢిల్లీలోని ఎర్రకోటపై భారత జాతీయ జెండా ఎగరవేసిన చారిత్రక ఘట్టాన్ని గుర్తు చేశారు. అలాగే 1949 నవంబర్ 26న భారతదేశం రాజ్యాంగాన్ని ఆమోదించుకుని, సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యంగా రూపుదిద్దుకుని, 1950 జనవరి 26 నుంచి రాజ్యాంగం అమలులోకి వచ్చిందని వివరించారు. భారత రాజ్యాంగం వల్లే ప్రతి పౌరుడికి ప్రాథమిక హక్కులు లభిస్తున్నాయని సీపీ తెలిపారు. రాజ్యాంగబద్ధమైన పదవులన్నీ ప్రజల చేత ఎన్నికైన ప్రతినిధుల ద్వారానే నిర్వహిస్తున్నారని, ఇదే ప్రజాస్వామ్యానికి పునాదని పేర్కొన్నారు. పోలీస్ సిబ్బంది కూడా రాజ్యాంగ పరిమితుల్లోనే తమ విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. బడుగు, బలహీన వర్గాలు, మహిళా సాధికారత, మహిళల ఓటు హక్కు వంటి హక్కులను రాజ్యాంగమే కల్పించిందన్నారు. ఆసియా, ఆఫ్రికా, యూరప్ సహా పలు దేశాల్లో రాజకీయ అస్థిరతలు, తిరుగుబాట్లు కనిపిస్తున్నప్పటికీ, భారతదేశం సురక్షితంగా నిలబడటానికి దృఢమైన రాజ్యాంగమే ప్రధాన కారణమని సీపీ పేర్కొన్నారు. సుప్రీంకోర్టు, న్యాయవ్యవస్థలు రాజ్యాంగాన్ని కాపాడుతూ ప్రజల హక్కులను రక్షిస్తున్నాయన్నారు. ఈ సందర్భంగా అతి ఉత్కృష్ట, ఉత్కృష్ట సేవా పథకాల్లో ప్రతిభ కనబర్చిన సైబరాబాద్ పోలీస్ సిబ్బందిని సీపీ అభినందించారు. అలాగే రాష్ట్రపతి విశిష్ట సేవా పతకం పోలీస్ మెడల్ ఫర్ గ్యాలంట్రీ అవార్డు పొందిన హెడ్ కానిస్టేబుల్ మర్రి వెంకట్ రెడ్డిని సీపీ అభినందించి సన్మానించారు. అలాగే నలుగురికి అతి ఉత్కృష్ట సేవా పతకాలకు ఎంపికయ్యారు. వీరిలో రిటైర్డ్ రోడ్ సేఫ్టీ వింగ్ డీసీపీ ఎల్ సీ నాయక్ , ఎస్ ఐ షేక్ అబ్దుల్లా (మైలార్దేవ్‌పల్లి పీఎస్), ఏఎస్ఐ కె. రవీందర్ రెడ్డి (రాజేంద్రనగర్ ట్రాఫిక్ పీఎస్), ఏఎస్ఐ పొల్లంగారి సత్యనారాయణ రెడ్డి (మైలార్దేవ్‌పల్లి పీఎస్)లకు ఈ పతకాలను ప్రదానం చేశారు. అలాగే ఉత్కృష్ట పతకాలకు ఎంపికైన 11 మంది పోలీస్ సిబ్బందికి పతకాలు ప్రదానం చేశారు. వీరిలో గచ్చిబౌలి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఇన్ స్పెక్టర్ గోనె సురేష్, ట్రాఫిక్ కంట్రోల్ రూమ్ హెడ్ కానిస్టేబుల్ కె. నాగేశ్, ఫింగర్ ప్రింట్స్ విభాగంలో హెడ్ కానిస్టేబుల్ కుమ్మరి సురేందర్, కానిస్టేబులు అవుసుల పురుషోత్తం, సీఏఆర్ హెడ్‌క్వార్టర్స్ (ఏశీ టీ); లింగాల కరుణాకర్, షాద్‌నగర్ పోలీస్ స్టేషన్; ఎం. యాదయ్య, ఆర్జీఐఏ పోలీస్ స్టేషన్; సిద్ధాపురం చంద్రశేఖర్, ఆర్‌టీఏఎం సెల్; కె. కిషోర్ బాబు,సటీసీ సైబరాబాద్ ; రాజమోని జనార్ధన్, ఈ--చలాన్ విభాగం, ఇ.కృష్ణయ్య, ఆర్‌టీఏఎం సెల్; గొల్ల ప్రవీణ్ కుమార్, ఆర్‌టీఏఎం సెల్ సీపీ చేతుల మీదుగా పతకాలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి డీసీపీ సి. హెచ్. శ్రీనివాస్, ఐపీఎస్,కూకట్‌పల్లి డీసీపీ రితిరాజ్, ఐపీఎస్., అడ్మిన్ డీసీపీ టి. అన్నపూర్ణ, ఐపీఎస్, క్రైమ్స్ డీసీపీ ముత్యం రెడ్డి, డబ్ల్యూ ఉ సీఎస్‌డబ్ల్యూ డీసీపీ సృజన కరణం, ఎస్‌ఓటీ డీసీపీ శోభన్ కుమార్,సీఏఆర్ హెడ్‌క్వార్టర్స్ డీసీపీ సంజీవ్,మేడ్చల్ ట్రాఫిక్ డీసీపీ రంజన్ రతన్ కుమార్,మాదాపూర్ ట్రాఫిక్ డీసీపీ సాయి మనోహర్,ఏడీసీపీలు, ఏసీపీలు, చీఫ్ అకౌంట్స్ ఆఫీసర్ వెంకట్ రెడ్డి, చీఫ్ అడ్మిన్ ఆఫీసర్ గీత, వివిధ సెక్షన్ల సూపరింటెండెంట్లు, ఇన్ స్పెక్టర్లు, మినిస్టీరియల్ స్టాఫ్,వివిధ సెక్షన్ ల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

### - జాతీయ జెండాను ఎగురవేసిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



**శేరిలింగంపల్లి, జనవరి 26 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి డివిజన్ లోగల జిహెచ్ఎంసి జోనల్ కార్యలయంలో గణతంత్ర దినోత్సవంను పురస్కరించుకుని ఏర్పాటుచేసిన జాతీయ జెండాను జోనల్ కమీషనర్ హేమంత్ భోర్కడే ఐఏఎస్ తో తదితర డివిజన్ లో కార్పొరేటర్లు, మాజీ కౌన్సిలర్లు, జిహెచ్ఎంసి సంబంధిత అధికారులు, పురప్రముఖులతో కలిసి ఆవిష్కరించి గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం కార్పొరేటర్ గారి వార్డు కార్యాలయ ఆవరణలో కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ చే జాతీయ జెండాను ఎగురవేసి మహాత్మా గాంధీ చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం సుదర్శన్ నగర్ కాలనీ కమిటీ హాల్, సుదర్శన్ నగర్ రోడ్డు నెం. 4, గోపినగర్, ఆదర్శ్ నగర్ రోడ్డు నం 2, ఆదర్శ్ నగర్ కమిటీ హాల్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, హుడా ట్రేడ్ సెంటర్,రామయ్య నగర్ కాలనీ, లింగంపల్లి బోరింగ్,లింగంపల్లి విలేజ్ అర్చ్, జయశంకర్ సర్కిల్,పాపిరెడ్డి కాలనీ, సురభి కాలనీ,ఎంపీపీఎస్ సురభి కాలనీ, ఆర్జికే అంబేద్కర్ సెంటర్,ఆదర్శ్ నగర్ రోడ్డు నెం. 3, బాపునగర్ హనుమాన్ యూత్, ఇందిరా నగర్, గచ్చిబౌలి చిన్న అంజయ్య నగర్,పలు కాలనీలలో,బస్తీలలో ఆయా స్థానిక నాయకులతో,పాఠశాల హెచ్ఎం లతో, అసోసియేషన్ సభ్యులతో కలిసి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్,రాష్ట్ర యువజన నాయకులు రాగం అనిరుధ్ యాదవ్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వివిధ రంగాలలో రాణించిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేసిన కార్పొరేటర్. గోపినగర్ అంబేద్కర్ భవనంలో గణతంత్ర దినోత్సవం పురస్కరించుకుని జన చైతన్య సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ విజన్ ఐ కేర్ హాస్పిటల్ వారి సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత కంటి పరీక్షల శిబిరంను పరిశీలించి, స్థానిక ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. రాష్ట్రప్రజలకు 77 వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఐక్యత అభివృద్ధికి ప్రేరణస్తూ జాతీయ జెండా ఎప్పుడు వెలుతూ ఉండాలని, స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకుని వారి ఆదర్శాలకు పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, పలువురు అధికారులు,యువ నాయకులు,బస్తీ కమిటీ అధ్యక్షులు, బూత్ కమిటీ మెంబర్లు, మహిళా నాయకురాళ్లు, కాలనీ అసోసియేషన్ అనుబంధ సంఘ ప్రతినిధులు, శ్రేయోభిలాషులు తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించిన కట్టా వెంకటేష్ గౌడ్

**శేరిలింగంపల్లి, జనవరి 26 (ప్రజాజ్యోతి):** 77వ గణతంత్ర దినోత్సవం సందర్భముగా శేరిలింగం పల్లి నియోజక వర్గ పరిధిలోని జిహెచ్ఎంసి చందానగర్ కార్యాలయంలో, శేరిలింగంపల్లి నియోజకవర్గ టీడీపీ పార్టీ కార్యాలయంలో, చందానగర్ లోని శాంతినగర్ ప్రైమరీ స్కూల్ లో,ఇజ్జత్ నగర్ పార్టీ కార్యాలయంలో,ఖానామెట్ చౌరస్తాలో,మాదాపూర్ లోని సాయి నగర్ లో, కొండాపూర్ లోని జూబ్లీ గార్డెన్ ప్రాంతాలలో జండా వందనం చేసి జనగణమన జాతీయ గీతాన్ని ఆలపించడం జరిగినది. ఈ సందర్భంగా తెలుగుదేశంపార్టీ చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ కట్టా. వెంకటేష్ గౌడ్ మాటాడుతూ... ఈ 77వ గణతంత్ర దినోత్సవం జరుపుకోవడం మనకు అందరికీ గర్వకాంణమని,సంతోష దాయకమని, భారతీయ సోదర సోదరీమణులు అందరూ ఐక్యతా భావంతో మెలగాలని, దేశ ఐక్యతను కాపాడాలని,భారతదేశ సార్వభౌమాధికారాన్ని నిలబెట్టే విధంగా జీవించాలని,భావితరాలకు జాతీయతాభావాన్ని నేర్పించాలి అని, మనదేశంలో యుద్ధం లాంటి విపత్కర పరిస్థితులు వచ్చినప్పుడు పార్టీలకు, అతీతంగా, ప్రాంతాలకు అతీతంగా భారతీయులందరూ ఐక్యం కావాలని చెబుతూ దేశంకోసం ప్రాణాలర్పించిన అమరవీరులను స్మరించుకుని గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమాలలో చిట్టిబాబు,పోలిన. సుబ్బారావు చౌదరి,అప్పల నాయుడు,దాసరి అమర్ చంద్, సోమ. మధుమోహన్,గౌతం, శ్రవణ్ కుమార్,శ్రీహరియాదవ్, బలరాం,చిన్నారావు,సత్యం,సతీష్ నాయుడు,ఎ ెంకటేశ్వర రావు, చిరంజీవి,సాంబశివరావు, గణేష్, ప్రసాదు,గోపాల్, ధర్మయ్య,కిర ణ్,ప్రసన్న, సురేష్ ,రాజు, కిరణ్ చిరంజీవి భరత్, బేబీ శాలిని, తదితరులు పాల్గొన్నారు.



# శుభోదయ కాలనీలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**అబ్దుల్లాపూర్ మెట్టు జనవరి 26(ప్రజాజ్యోతి)** హయత్ నగర్ కుంట్లూరు రోడ్డులోని శుభోదయ కాలనీలో సోమవారం గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. శుభోదయ కాలనీ నూతన అధ్యక్షుడిగా ఇటీవల గెలుపొందిన దొమ్మాటి గోపాల్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన జాతీయ పతాకాన్ని ఎగురవేసి స్వాతంత్ర్య సంగ్రామంలో పాల్గొన్న అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా భారతీయులు స్వేచ్ఛ వాయువులు పీల్చుకుంటున్నారంటే ఆ మహనీయుల త్యాగ ఫలితమే అన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీల్లో పాల్గొని గెలుపొందిన మహిళలకు, చిన్నారులకు వారి చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. గతానికి భిన్నంగా శుభోదయ కాలనీ సంక్షేమం కోసం కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షుడు సారా శ్రీనివాస్, కాలనీ సంక్షేమ సంఘం కమిటీ సభ్యులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

# గ్రంథాలయాలు విజ్ఞాన కేంద్రాలు



**మేడ్చల్, జనవరి 26(ప్రజాజ్యోతి):** గ్రంథాలయాలు విజ్ఞాన కేంద్రాలుగా మారి పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతున్నాయని మేడ్చల్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా మేడ్చల్ డివిజన్లోని గ్రంథాలయ సంస్థ ఆవరణలో త్రివర్ణ పతాకాన్ని చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బుంగనూరి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. భారత రాజ్యాంగ ప్రాముఖ్యతను, ప్రజాస్వామ్య విలువలను వివరించారు. యువత చదువు ద్వారా జ్ఞానం సంపాదించి దేశాభివృద్ధికి తోడ్పాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, గ్రంథాలయ సంస్థ సిబ్బంది, విద్యార్థులు, పాఠకులు, పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# సేవలకు దక్కిన పథకం



**మేడ్చల్, జనవరి 26( ప్రజాజ్యోతి):** తన సేవలను గుర్తించి ఉన్నతాధికారులు గణతంత్ర దినోత్సవం సందర్భంగా మెరిటోరియస్ అవార్డును తనకు అందజేయడం గర్వకారణంగా ఉందని మేడ్చల్ డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ కిరణ్ అన్నారు. సోమవారం మేడ్చల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ సంబరాలలో భాగంగా జిల్లా పరిధిలోని పలు విభాగాలకు చెందిన అధికారుల అత్యుత్తమ సేవలను గుర్తించి మెరిటోరియస్ అవార్డులను ప్రధానం చేశారు. మేడ్చల్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తూ పలు కీలక కేసులను దర్యాప్తు చేసి బాధితులకు న్యాయం చేకూరుస్తున్న డిఐ కిరణ్ ను మెరిటోరియస్ అవార్డుకు ఎంపిక చేశారు. గణతంత్ర దినోత్సవ సంబరాల వేదిక ద్వారా కలెక్టర్ మను చౌదరి, మల్కాజ్గిరి డిసిపి శ్రీధర్ చేతుల మీదుగా డిఐ కిరణ్ మెరిటోరియస్ అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా డిఐ కిరణ్ మాట్లాడుతూ.. తన సేవలను గుర్తించి తనకు మెరిటోరియస్ అవార్డు ప్రధానం చేసినందుకు ఉన్నతాధికారులకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## సి ఆర్ ఫౌండేషన్ లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**– సి ఆర్ ఫౌండేషన్ కార్యదర్శి చెన్నమనేని వెంకటేశ్వర్ రావు**



**శేరిలింగంపల్లి, జనవరి 26 (ప్రజాజ్యోతి):** 77 వ భారత గణతంత్ర దినోత్సవం హైదరాబాద్ కొండాపూర్ లోని చంద్ర రాజేశ్వర రావు ఫౌండేషన్ లో ఘనంగా నిర్వహించబడింది. సి ఆర్ ఫౌండేషన్ కార్యదర్శి చెన్నమనేని వెంకటేశ్వర రావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సి ఆర్ పాలిక్లినిక్ డైరెక్టర్ డాక్టర్ కె. రజని, మహిళా సంక్షేమ కేంద్రం డైరెక్టర్ జోస్యభట్ల కల్పన, డాక్టర్ అడపా రామారావు ప్రసంగించారు. కుల వివక్షత, వర్ణ వివక్షత లేని సమాజం కావాలని పిలుపునిచ్చారు. భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవడానికి ఏకమవ్వాలని అన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని అమలు చేయకుండా తూట్లు పరుస్తున్నారు. రాజ్యాంగాన్ని రాజ్యాంగ విలువలను కాపాడుకోవడానికి మనమందరం పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. మహిళా సంక్షేమ కేంద్రం సభ్యులు వి లలిత, హోమ్ కమిటీ సభ్యులు రాజేం ద్ర రావు, తమ్మారెడ్డి తాన్య, హోమ్ మేనేజర్ శ్రీనివాస్, తదితరులు, ఆశ్రమ వాసులు పాల్గొన్నారు. సి ఆర్ ఫౌండేషన్ కోశాధికారి, వృద్ధాశ్రమం డైరెక్టర్ వి. చెన్నకేశవరావు కార్యక్రమాన్ని నిర్వహించారు. మహిళా సంక్షేమ కేంద్రం విద్యార్థినులు దేశభక్తి గీతాలు ఆలపించారు.

## కుంట్లూరు హైస్కూల్ లో గణతంత్ర దినోత్సవ వేడుకలు



**అబ్దుల్లాపూర్ మెట్టు జనవరి 26(ప్రజాజ్యోతి)** కుంట్లూరు జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన విద్యా కమిటీ చైర్మన్ తవిటి రాజేశ్వరి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ తో కలిసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మహనీయుల త్యాగా లను కొనియాడారు. అనంతరం ఆటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల పలు విన్యాసాలు పాఠశాల సిబ్బందిని విద్యార్థులను విశేషంగా ఆకట్టుకున్నాయి. పాఠశాల ఉపాధ్యాయులు రామ్మోహన్ రెడ్డి, శ్రీనివాస్, సతీష్, మురళీకృష్ణ, అరుణ సురేఖ, రమాదేవి, శిరీష, శ్రీదేవి, అటెండర్ అన్వర్ బాయ్, పాఠశాల సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉత్తమ సేవలకు అవార్డు అందుకున్న ఏపీవో



**తలకొండపల్లి జనవరి26 (ప్రజాజ్యోతి):** ఉత్తమ సేవల పట్ల రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి ఏపీవో కృష్ణయ్య జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి, జాయింట్ కలెక్టర్ చేతుల మీదుగా సోమవారం అవార్డు అందుకున్నారు. 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు పురస్కరించుకొని ఉత్తమ సేవలు అందించిన అధికారులకు జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద అవార్డులు ప్రదానం చేశారు. ఈ అవార్డులలో తలకొండపల్లి మండల? ఏపీఓ కృష్ణయ్య ఉత్తమ జిల్లా ఏపీవోగా ఎంపికయ్యారు. సోమవారం కలెక్టర్ కార్యాలయం వద్ద ఆయనకు కలెక్టర్ నారాయణ రెడ్డి, జాయింట్ కలెక్టర్ చేతులు మీదుగా అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా ఏపీవో మాట్లాడుతూ.. ఉత్తమ పురస్కారంతో మరింత బాధ్యత పెరిగిందని వారు అన్నారు. ఎన్ఆర్ఈజీఎస్ ఉపాధి కూలీలకు అన్ని విధాలుగా అండగా ఉంటానని ఆయన పేర్కొన్నారు. తమ సేవలను గుర్తించి ఉత్తమ అవార్డుకు ఎంపిక చేసిన రాష్ట్ర ప్రభుత్వానికి కలెక్టర్?కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# ఘనంగా ఆర్.వి ఫౌండేషన్ "తిరంగా బైక్ ర్యాలీ"

**- ముఖ్య అతిథులుగా పాల్గొన్న వజ్రేష్ యాదవ్, నక్క ప్రభాకర్ గౌడ్**

**- సుమారు 250 బైకులతో బైక్ ర్యాలీ నిర్వహించిన తుంగతుర్తి రవి**

**- ఉత్సాహంగా పాల్గొన్న యువకులు, కాంగ్రెస్ శ్రేణులు**



**మేడిపల్లి (ప్రజా జ్యోతి) :** 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆర్ వి ఫౌండేషన్ చైర్మన్, పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి ఆధ్వర్యంలో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ పరిధిలో ని మేడిపల్లి 9 వ డివిజన్, పీర్జాదిగూడ 10 వ డివిజన్ లలో"తిరంగా బైక్ ర్యాలీ" నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్, మేడ్చల్ జిల్లా బి బ్లాక్ అధ్యక్షులు మహేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, మాజీ మేయర్ అమర్ సింగ్, కొత్త సుశాంత్ గౌడ్ తదితరులు పాల్గొని జెండా ఊపి బైక్ ర్యాలీని ప్రారంభించారు. ఈ ర్యాలీ ఉప్పల్ డిపో నుండి ప్రారంభమైన పీర్జాదిగూడ కమాన్, ఆరోరా కాలేజ్, సిపిఆర్ఐ రోడ్, మేడిపల్లి పోలీస్ స్టేషన్, వరంగల్ ప్రధాన రహదారి మీదుగా ఉప్పల్ డిపో వరకు భారత్ మాతాకీ జై అనే నినాదాలతో దేశభక్తి పాటలతో ఉత్సాహంగా కొనసాగింది. ఈ సందర్భంగా పలువురు ముఖ్య అతిధులు మాట్లాడుతూ ప్రపంచంలో ఏ దేశానికి లేనంత గొప్ప ఉన్నతమైన రాజ్యాంగాన్ని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ భారతదేశానికి అందించాడని, భిన్నత్వంలో ఏకత్వం ఉండే ప్రజాస్వామిక దేశంగా నేడు భారతదేశం ప్రపంచంలోనే అత్యంత ప్రముఖ స్థానంలో ఉందని, ఈ సందర్భంగా స్వాతంత్ర సమరయోధులను, రాజ్యాంగ నిర్మాణంలో కృషిచేసిన ప్రతి ఒక్కరిని స్మరించుకోవాలని సూచిస్తూ తిరంగ్ ర్యాలీ విజయవంతంగా నిర్వహించిన ఆర్ వి ఫౌండేషన్ చైర్మన్ తుంగతుర్తి రవిని ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం తుంగతుర్తి రవి మాట్లాడుతూ అతి తక్కువ సమయంలో భారీ బైక్ ర్యాలీలో పాల్గొన్న బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని యువకులకు ,కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు, ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. జాతీయ సమైక్యతను దేశభక్తిని పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని తుంగతుర్తి రవి అన్నారు. ఈ కార్యక్రమంలో పోగుల నర్సింహా రెడ్డి, కర్రె రాజేష్, శ్రీనివాస్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, కవడపు రాంరెడ్డి, అంజిరెడ్డి, యసారం మహేష్, పద్మారెడ్డి, సుమన్ నాయక్, కిరణ్ రెడ్డి, జంగచారి, భాస్కర్, పవన్ గౌడ్, రమేష్, మజర్, నాగరాజు, తవిటి ప్రశాంత్, సోమయ్య, ఉదయ్ గౌడ్, సాయిరాం, శరత్ గౌడ్, కపిల్, యువకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బీ ఆర్ అంబెడ్కర్ మీరు మళ్ళీ పుట్టాలి మళ్ళీ తిరిగి రాజ్యాంగాన్నీ సవరించాలి

**- చందానగర్ మాజీ కార్పొరేటర్ బొబ్బ నవతారెడ్డి**

**- పిరాయింపు దారులకు అడ్డుకట్ట వేయాలంటే తిరిగి రాజ్యాంగ సవరణ అత్యవసరం**



**శేరిలింగంపల్లి, జనవరి 26 (ప్రజాజ్యోతి):** ప్రజాప్రతినిధులు ప్రజా సామ్యం రాజ్యాగం పట్ల విశ్వాసాన్ని విధేయతను ప్రకటించించాలి. రాజ్యాంగంలోని 3వ షెడ్యూల్ ప్రకారం ప్రమాణ స్వీకారం చేసిన ప్రజాప్రతిధులు అందుకు లోబడి ప్రవర్తించి రాజ్యాంగాన్ని పరిరక్షించాలి. రాజ్యాంగాన్ని ఉల్లంఘించి పార్టీ ఫిరాయించిన శేరిలింగంపల్లి ప్రజా ప్రతినిధులకు గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఎగుర వేసే అర్హత లేదు. భారతదేశంలో గణతంత్ర దినోత్సవాన్ని భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజుగా జరుపుకుంటారు. ప్రతి సంవత్సరం జనవరి 26ను భారత గణతంత్ర దినోత్సవంగా జరుపుతారు. 1950 జనవరి 26న భారత ప్రభుత్వ చట్టానికి (1935) బదులు భారత రాజ్యాంగం దేశపరిపాలనకు మార్చడాన్ని భారత గణతంత్ర దినోత్సవం అంటారు. కావున భారత రాజ్యాంగం పరిరక్షణ కోసం శేరిలింగంపల్లి నియోజికర్గం లో రాజ్యాంగాన్ని ఉల్లంఘించి పార్టీ ఫిరాయించిన ప్రజాప్ర తినిధ ులకు వ్యతిరేకంగా డాక్టర్. బీ. ఆర్ అంబెద్కర్ మళ్ళీ జన్మించి రాజ్యాంగ సవరణ చేయాలని అంబెద్కర్ కి పూల మాల వేసి వినతి పత్రం ఇచ్చి నల్ల బ్యాడ్జీలతో ధరించి, ప్లే కార్డ్స్ తో శేరిలింగ ంపల్లి ప్రజాప్రతినిధులకు వ్యతిరేకంగా వారు వెంటనే రాజీనామా చేయాలని డాక్టర్. బీ. ఆర్ అంబెద్కర్ విగ్రహం వద్ద నిరసనగా వ్యక్తం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో మాజీ మినివ ం వేజ్ బోర్డ్ చైర్మన్ సామ వెంకట్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ బొబ్బ నవత రెడ్డి, మల్లికార్జున్ శర్మ, పర్నంది శ్రీకాంత్, గంగారాం సంగారెడ్డి, మిద్దెల మల్లరెడ్డి, తిరు మలేష్, బాబు మల్లేష్, శేఖర్ గౌడ్, నిమ్మల రామకృష్ణ గౌడ్, కిరణ్ యాదవ్, కార్తిక్ రాయల, అడ్వకేట్ శ్రీకాంత్ యాదవ్, ప్రకాష్, పొట్ట నరేందర్ యాదవ్, ,రాజు, ఎం.డి సలీం, అనిల్ రెడ్డి, తౌటి సంతోష్ రెడ్డి, వంశీ, ఎం.డి గౌస్, వర లక్ష్మీ, జామీర్, అనంత రెడ్డి, కృష్ణ గౌడ్, శోభ, బాబ్యూ, జే వీన్ రావు, నగేష్ రెడ్డి, గిరి, ఇబ్రహీం, సునీత, శభనా, దివ్య రెడ్డి, రాజీ, ఫయస్, శ్రీను మొదలగు శేరిలింగంపల్లి బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు ,ఉద్యమకారులు, కార్యకర్తలు, సుమారు 200 మంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మహేశ్వరం గ్రామ పంచాయతీలో జాతీయ జెండా ఎగురవేసిన

**- మహేశ్వరం గ్రామ సర్పంచ్ మునగపాటి నవీన్**



**మహేశ్వరం, జనవరి 26, (ప్రజా జ్యోతి)** రిపబ్లిక్ డే దినోత్సవ వేడుకలు 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మహేశ్వరం గ్రామపంచాయతీ కార్యాలయంలో జాతీయ జెండాను మహేశ్వరం గ్రామ సర్పంచ్ మునగపాటి నవీన్ఆవిష్కరణ చేశారు. ఈ సందర్బంగా సర్పంచ్ నవీన్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించే భాగ్యం కల్పించిన మహేశ్వరం గ్రామ ప్రజలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. గ్రామ ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ స్వర్ణగంటి ఆనందం, శ్రీ శివగంగ ఆలయ చైర్మన్ అల్లే కుమార్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అల్లే బిక్షపతి, మాజీ వైస్ ఎంపీపీ మునగపాటి స్వప్న నవీన్, మాజీ పిఏసీఎస్ ఎస్ చైర్మన్ పోతర్ల అంబయ్య యాదవ్, మాజీ ఎంపీటీసీ సభ్యులు పోతర్ల సుదర్శన్ యాదవ్, నాయకులు కర్రోళ చంద్రయ్య ముదిరాజ్, సత్తార్, మాజీ శివగంగా చైర్మన్లు కాకి కుమార్ ముదిరాజ్, నిమ్మగూడెం సుధీర్ గౌడ్, మాజీ కో ఆప్షన్ సభ్యుడు ఆదిల్ అలీ, ఇందిరమ్మ కమిటీ సభ్యుడు స్వర్ణఖంటి సుభాష్, దత్తు నాయక్, ఫరీద్ ఏపూరి రాజు, బంగారి గల్ల లాజర్, కటికల పరమేష్, మిద్దింటి యాదగిరి, అల్లే శ్రీశైలం, కట్నం పర్వతాలు, జటావత్ హనుమంతు, కృష్ణ, మిద్దింటి బాల్రాజ్, తెల్జరి శ్రీశైలం, గుర్రం బిక్షపతి, పూజారి శ్యామ్ పంతులు పంచాయతీ కార్యదర్శి ఎస్ సుజాత గ్రామ పెద్దలు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



# జాతీ రత్నాలుగా ఎదగాలి

- ఆదర్శంగా శ్రీ సత్య సాయి స్కూల్
- తల్లిదండ్రులకు విద్యార్థులు హెల్మెట్ గిఫ్ట్ గా ఇవ్వండి
- సినీ మిమిక్రీ ఆర్టిస్ట్ కమెడియన్ బిత్తిరి సత్తి



**చేవెళ్ల జనవరి 26(ప్రజా జ్యోతి):** విద్యార్థులు రేపటి జాతి రత్నాలు ఎదగాలని సినీ, మిమిక్రీ ఆర్టిస్ట్, కమెడియన్ బిత్తిరి సత్తి అలియాస్ పామెన కావలి రవికుమార్ పిలుపునిచ్చారు. సోమవారం గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలోని శ్రీ సత్య సాయి గ్రామర్ హైస్కూల్ లో వేడుకలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు సినీ మిమిక్రీ ఆర్టిస్ట్ కమెడియన్ బిత్తిరి సత్తి సిఐ ఉపేందర్ పాల్గొని జాతీయ జెండాను ఎగరవేశారు. అనంతరం పాఠశాలలో ఏర్పాటు చేసిన ట్రాఫిక్ పార్కును సీఐ ఉపేందర్ తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా బిత్తిరి సత్తి మాట్లాడుతూ.. నేటి విద్యార్థులే రేపటి బావి భారత పౌరులని క్రమశిక్షణతో విద్యనభ్యసించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని తెలిపారు. ప్రతి విద్యార్థి తమ తల్లిదండ్రులకు హెల్మెట్ ను బహుమతిగా ఇవ్వాలన్నారు. మద్యం సేవించి, అపరిమిత వేగంతో వాహనాలు నడపరాదని విద్యార్థుల తల్లిదండ్రులకు సూచించారు. సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయవద్దని సూచించారు. అదేవిధంగా విద్యార్థులు స్మార్ట్ ఫోన్, సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని హితవు పలికారు. పాఠశాల ఆవరణలో ట్రాఫిక్ పార్క్ ను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. విద్యార్థులకు ట్రాఫిక్ పై అవగాహన, నియమ నిబంధనలు, రోడ్డు ప్రమాదాల నియంత్రణ తదితర అంశాలను పాఠ్యాంశంలో భాగంగా విద్యార్థులకు నేర్పించాలని సూచించారు. అనంతరం 100 మీటర్ల జాతీయ పతాకం తో చేవెళ్ల పట్టణ కేంద్రంలోని మార్కెట్ యార్డ్ నుంచి శంకర్ పల్లి చౌరస్తా వరకు నిర్వహించిన తిరంగా ర్యాలీలో పాల్గొన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో చేవెళ్ల ఎస్ఐలు తేజశ్రీ, వనం శిరీష, పాఠశాల డైరెక్టర్లు నల్ల నాయుడు స్వరూప్ రెడ్డి, శ్రీనివాస్ సంతోష్, బి.గోపాల్(సీనియర్ జర్నలిస్ట్), ప్రిన్సిపల్స్ అరుణ్ మోన్యా, స్నేహ పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కేశవరం లో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం ప్రారంభం



**శామీర్ పేట్, జనవరి 26,(ప్రజాజ్యోతి)** మూడుచింతలపల్లి మున్సిపాలిటీలోని కేశవరంలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని బీఆర్ఎస్ నాయకులు గోనె హరి మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ వార్డు కార్యాలయంను చామకూర భద్రారెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ పై ప్రజలు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారని ఆయన అన్నారు. కార్యకర్తలు ఎవరు కూడా అధైర్య పడొద్దని, కష్టకాలంలో కూడా పార్టీ కార్యకర్తల అందరికీ అండగా ఉంటుందని ఆయన అన్నారు. రాబోయే మున్సిపాలిటీ ఎన్నికలలో 24వ వార్డులో బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన సభ్యురాలు కొంపల్లి మాధవి భూమేష్ గౌడ్, 20 వార్డు సభ్యులు బొమ్మలపల్లి చిత్తారి నీ భారీ మెజారిటీతో గెలిపించాలని అన్నారు. మున్సిపాలిటీలో బీఆర్ఎస్ పార్టీ అన్నీ వార్డుల్లో ఘనవిజయం సాధించబోతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ఉడుతల బలరాం గౌడ్, లక్ష్మీనారాయణ గౌడ్,వంగ వెంకట్ రెడ్డి,కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# సెలబ్రిటి క్లబ్ లో త్రివర్ణ పతాక రంగులతో వంటకాలు





**శామీర్ పేట్, జనవరి 26,(ప్రజాజ్యోతి)** రిపబ్లిక్ డే రోజున చాలా మంది మూడు రంగులతో కూడిన డ్రెస్సింగ్ లు దరిస్తూ ఉంటారు. ఇది చూపరులను కూడా ఆకట్టుకుంటుంది. కానీ ఘనతంత్ర దినోత్సవ వేడుకల వేళ శామీర్ పేట్ లోని సెలబ్రిటి క్లబ్ లో నిర్వాహకులు వినూత్నంగా దేశ భక్తిని చాటుకున్నారు. మూడు రంగుల్లో వంటకాలు తయారు చేసి విక్రయాలు చేశారు. సోమవారంగ్రేటర్ హైదరాబాద్ లోని శామీర్ పేట్ డివిజన్ సెలబ్రిటీ క్లబ్బు లో 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని త్రివర్ణ పతాక రంగులలో పలు రకాల వంటకాలు తయారు చేసి ఫుడ్ ఫెస్టివల్ ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ఇన్కమ్ టాక్స్ అసిస్టెంట్ కమిషనర్ ఎం.వి.వి. సుబ్రమణ్యం, సెలబ్రిటీ క్లబ్ డైరెక్టర్ సరోజినీ రెడ్డిలు ముఖ్య అతిథులుగా విచ్చేసి మూడు రంగుల మువ్వన్నెల జెండాను ఎగురవేశారు. అనంతరం మూడు రంగులతో పలు రకాల వంటలు తయారు చేసి ప్రారంభించారు. మూడు రంగులతో ఎంతో ఆకర్షణీయంగా, నేచురల్ పదార్థాలను ఉపయోగించి, వంటకాలు తయారు చేయవచ్చునీ నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సెలబ్రిటీ క్లబ్ మేనేజర్ భరత్, ఆర్ఎం హరి జోసఫ్ క్లబ్ సిబ్బంది పాల్గొన్నారు.



## ఓల్డ్ బోయిన్ పల్లి 119 డివిజన్‌లో విస్తృతంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమం



**బోయిన్ పల్లి, జనవరి 26 (ప్రజా జ్యోతి):** ఓల్డ్ బోయిన్ పల్లి 119 డివిజన్ పరిధిలో 77వ గణతంత్ర దినోత్సవం జాతీయ జెండా పండుగను పురస్కరించుకుని సోమవారం ఉదయం నుండి మధ్యాహ్నం వరకు విస్తృతంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. పార్టీ కార్యాలయం నుంచి ప్రారంభమైన ఈ కార్యక్రమం పలు కాలనీలలో ఘనంగా కొనసాగింది. గ్రీన్ వుడ్ స్కూల్, చెక్‌పోస్ట్, ఆటో స్టాండ్, సాయి కాలనీ, ఆర్? . ఆర్ నగర్, ఓల్డ్ ఏజ్ హోమ్, హెచ్ఐఎల్ పార్క్, గరీనగర్, మైనార్టీ స్కూల్, సీనియర్ సిటిజన్, ఎస్సీ బస్తీ, శాంతినికేతన్ కాలనీ, బృందావన్ కాలనీ, అస్మత్ భారత్ మాత భవాని, ఫ్రెండ్స్ కాలనీ, మందుల బస్తీ చౌరస్తా,కోయబస్తి, ఎల్?బీ నగర్, గంగపుత్ర సంఘం, మాల బస్తి, సమత నగర్ తదితర ప్రాంతాల్లో జెండా ఆవిష్కరణలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ హ్యాట్రిక్ కార్పొరేటర్ ముద్దం నరసింహా యాదవ్ పాల్గొని ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ దేశాభివృద్ధికి ప్రతి ఒక్కరూ ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కర్ర జంగయ్య, ఇర్ఫాన్,హరినాథ్, గడ్డం నర్సింగ్ అల్తాఫ్ రాజా, చందు యాదవ్, బుర్ర యాదగిరి, శేఖర్ యాదవ్, రాజు గౌడ్, మట్టి శ్రీను, పిట్ల రాజు, బాలరాజు, చంద్రయ్యా , శ్యామ్,మున్నా, మోహన్, అశోక్, మణిరత్నం తదితరులు పాల్గొన్నారు.

## మహానంది పురస్కారం అందుకున్న రాళ్ల శివ రామాచార్యులు



**అబ్దుల్లాపూర్ మెట్టు జనవరి 26 (ప్రజాజ్యోతి)** తెలుగు వెలుగు సాహితీ వేదిక ఆధ్వర్యంలో వరంగల్ బాలసముద్రం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన జాతీయ పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమంలో పంచాంగ రచన పౌరోహిత్య రంగంలో కృషి చేసినందుకు అబ్దుల్లాపూర్మెట్ మండలం కుంట్లూరు జయ ప్రకాష్ నగర్ కాలనీకి చెందిన రాళ్ల శివరామాచార్యులు కు శాసనమండలి సభ్యులు బసవరాజు సారయ్య, నిర్వాహకుల చేతుల మీదుగా తెలుగు వెలుగు మహానంది పురస్కారంతో ఘనంగా సత్కరించడం జరిగింది.

## ఘనంగా గణతంత్ర దినోత్సవం వేడుకలు



**కుత్బుల్లాపూర్ జనవరి 26(ప్రజా జ్యోతి)** భారత దేశ 77వ గణతంత్ర దినోత్సవం వేడుకల సందర్భంగా సోమవారం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మహాదేవాపురం కాలనీలో ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి టిడబ్ల్యూజేఎఫ్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డమీది అశోక్ హాజరై జెండా ఆవిష్కరించారు అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..., భారతదేశానికి పూర్తి స్థాయిలో వచ్చిందన్నారు. స్వాతంత్రీయ సమరయోధులను స్మరించుకుని వారి సేవలను గుర్తుచేసుకున్నారు. గణతంత్ర విశిష్టతను తెలిపారు. రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నాగరాజు గౌడ్ మాట్లాడుతూ... స్వతంత్ర సమరయోధులను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. ఈకార్యక్రమంలో మారె చిన్న బాబు, బాలరాజుకుత్బుల్లాపూర్ నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి గోవింద్ రావు, వర్కింగ్ ప్రెసిడెంట్ శివకుమార్ బిఎస్, ప్రచార కార్యదర్శి సంజీవకుమార్, డప్పు రామస్వామి, జోగు వెంకట్, కొటేశ్వర్ రావు, సంజీవ్ రెడ్డి, ఇ.సంజీవ్ రెడ్డి, కుమార్ గౌడ్, మోహన్ సాయి, శివకుమార్ గౌడ్, యజ్ఞ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

### సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్.



**కుత్బుల్లాపూర్ జనవరి 26(ప్రజా జ్యోతి)** గణతంత్ర దినోత్సవం సందర్భంగా నేడు సిపిఐ ఆధ్వర్యంలో జగతగిరిగుట్ట, మక్దుమ్ నగర్,శ్రీనివాస్ నగర్, శ్రీరామ్ నగర్,రంగారెడ్డి నగర్,ఐడిపిఎల్ కాలనీ,షాపూర్ నగర్ తదితర ప్రాంతాల్లో జాతీయ జండాను ఎగురవెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమాల్లో సిపిఐ జాతీయ సమితి సభ్యులు యూసఫ్,జిల్లా కార్యదర్శి ఉమా మహేష్,రాష్ట్ర నాయకులు ఏసురత్నం,మండలం కార్యదర్శి స్వామి,సహాయ కార్యదర్శులు హరినాథ్ రావ్,రాములు, ఏఐటీయూసీ కార్యదర్శి శ్రీనివాస్,నాయకులు సదానందం,నర్సింహా రెడ్డి, కుమార్,సహదేవ రెడ్డి,వీరాస్వామి, సుధాకర్,సాయిలు,ముసలయ్య,రవి,సామెల్,యాదగిరి,సుధాకర్, జావీద్,జహంగీర్,వంశీ తదితరులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగం ప్రపంచానికే ఆదర్శం..



**కుత్బుల్లాపూర్ జనవరి 26(ప్రజా జ్యోతి)** 77వ గణతంత్ర దినోత్సవం (జనవరి26) సందర్భంగా 284 చింతల్ డివిజన్ పరిధిలోని గణేష్ నగర్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమాలతో కలిసి జాతీయ జెండాను ముఖ్యఅతిథిగా హాజరై ఆవిష్కరించిన కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ ఎందరో మహానుభావుల త్యాగాల ఫలితంగా స్వాతంత్ర్యం సిద్ధించింది, వారి మేధోకృషితోనే మన రాజ్యాంగం రూపు దిద్దుకుంది ప్రపంచంలోనే గొప్ప ప్రజాస్వామ్య దేశంగా భారత్ వర్ధిల్లుతుండటం మనందరికి గర్వకారణం. రాజ్యాంగ నిర్మాతలను స్మరిస్తూ ప్రజలందరికీ 77వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ మాజీ కార్పొరేటర్ బొడ్డు వెంకటేశ్వరరావు మరియు నాయకులు దుర్గారావు, లింగం యాదవ్, నరసింహారెడ్డి, యాదగిరి, భాస్కర్ గౌడ్, చంద్రమౌళి, మురళి గౌడ్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్య పరిరక్షణ పౌరుడి బాధ్యత

### - యూత్ ఫర్ యాంటీ కరప్షన్ ఫౌండర్ రాజేంద్ర



**హైదరాబాద్** 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా యూత్ ఫర్ యాంటీ కరప్షన్ కేంద్ర కార్యాలయం ఎర్రమంజిల్ లో జెండా ఆవిష్కరణ జరిగింది. సంస్థ ఫౌండర్ రాజేంద్ర పల్నాటి జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన ఈ ప్రత్యేక దినాన్ని పురస్కరించుకుని ప్రజలకు రాజ్యాంగ విలువలు, హక్కులు, కర్తవ్యాలపై అవగాహన కార్యక్రమాలు చేయాలని అన్నారు. దేశ ఏకత్వం, ప్రజాస్వామ్య పరిరక్షణ, అవినీతి రహిత సమాజ నిర్మాణంలో ప్రతి పౌరుడి బాధ్యతగా ముందుకు సాగాలి అన్నారు. ఈ వేడుకలలో సంస్థ మహిళ చైర్మన్ డా. స్రవంతి, రాష్ట్ర మహిళ అధ్యక్ష, కార్యదర్శులు గీతానంద్, రాగి స్వప్న, పబ్బ శరణ్య, హైదరాబాద్ అధ్యక్షుడు కొన్నె దేవేందర్, సభ్యులు దార రాజు నాగేంద్ర, వంశీ, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ముువ్వన్నెల జెండాల రెపరెపలు..

# జనగణమన వందనాలు

- తలకొండపల్లిలో ఎగిరిన...మువ్వన్నెల జెండాలు
- ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు..
- అన్ని కార్యాలయాలలో ఎగిరిన జాతీయ పతాకం..



**తలకొండపల్లి జనవరి26 (ప్రజాజ్యోతి);** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లోను ఎటు చూసినా మురిసిపోతున్న మువ్వన్నెల జెండా..రెపరెపలాలతో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు వైభవంగా నిర్వహించారు.జనగణమన గీతంతో మన దేశానికి మన భారతమాతకు స్వాతంత్రం సాధించిన మహనీయులకు జయ..జయ ధ్యానాలతో 77వ గణతంత్ర దినోత్సవ సంబరాలు అత్యంత వైభవంగా జరిగింది.మండల కేంద్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో మువ్వన్నెల జెండా ఎగిరేసి అభివందనం చేశారు.తలకొండపల్లి తహసీల్దారు కార్యాలయం వద్ద తహసీల్దారు రమేష్,మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీవో శ్రీకాంత్,పోలీస్ స్టేషన్ వద్ద ఎస్ఐ ఏ.శ్రీకాంత్,విద్యుత్ కార్యాలయం వద్ద ఏఈ విజయ్ కుమార్,తలకొండపల్లి గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ కటికెల శేఖర్ యాదవ్,సింగిల్ విండో కార్యాలయం వద్ద సీఈఓ ప్రతాప రెడ్డి,ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ స్నేహ,కస్తూర్బా గాంధీ పాఠశాలలో ఎస్ఓ రేణుక,మహిళ సంఘం భవనం వద్ద మహిళా అధ్యక్షురాలు మల్లమ్మ,పశు వైద్య ఆసుపత్రిలో డాక్టర్ విజయ్,అంబేద్కర్ భవనం వద్ద వార్డు సభ్యులు కుమార్,వివేకానంద విగ్రహం వద్ద బీజేవైఎం రాష్ట్ర నాయకులు నీలకంఠం పాండు,ఫ్రెండ్స్ యూత్ కార్యాలయంలో పోచారం గిరిధర్,ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు మరియు వివిధ కార్యాలయాల వద్ద జాతీయ పతాకాన్ని ఎగురవేసి అభివందనం చేశారు.జెండా ఎగరవేయడంతో పాటు ఆయా కార్యాలయాల వద్ద చిన్నారులకు బహుమతులు ప్రధానం చేసి అభినందించారు. ఈ సందర్భంగా గణతంత్ర వేడుకలను ఉద్దేశించి ఆయా శాఖల అధికారులు,నాయకులు మాట్లాడుతూ...రాజ్యాంగం అమల్లోకి వచ్చిన దినాన్ని గణతంత్ర దినోత్సవంగా దేశ ప్రజలు జరుపుకుంటున్నారని వారు వివారించారు.దేశ పౌరులు ప్రతి ఒక్కరు రాజ్యాంగం చదవాలని వారు అన్నారు.రాజ్యాంగంలోని విలువలు కాపాడుతూ...పౌరులకు ఉన్న హక్కులను వినియోగించుకోవాలన్నారు.ఎందరో త్యాగదనుల ఫలితంగానే భారతదేశానికి స్వాతంత్రం సిద్ధించిందని వచ్చిన స్వాతంత్రంలో ప్రజలకు చట్టలని రూపొందించాలనే సంకల్పంతో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కష్టపడి రాజ్యాంగ పీఠిక రూపొందించారని వారు గుర్తు చేశారు.కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు,జిల్లా నాయకులు మండల నాయకులు,యువకులు,విద్యార్థులు,చిన్నారులు తదితరులున్నారు.



# భారత రాజ్యాంగం ప్రపంచానికే ఆదర్శం

- చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య
- ఎమ్మెల్యే కార్యాలయంలో జెండా ఆవిష్కరణ చేసిన ఎమ్మెల్యే



**చేవెళ్ల జనవరి 26(ప్రజా జ్యోతి):** భారత రాజ్యాంగం ప్రపంచానికే ఆదర్శమని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. చేవెళ్ల ఎమ్మెల్యే కార్యాలయంలో 77 వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని ఎమ్మెల్యే కాలే యాదయ్య జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఎందరో స్వాతంత్ర సమరయోధుల త్యాగాల ఫలితంగానే దేశానికి స్వాతంత్ర్యం లభించిందని గుర్తు చేశారు. భారత రాజ్యాంగాన్ని ప్రతి పౌరుడు గౌరవించాలని బాధ్యత యుతంగా ప్రవర్తిస్తూ దేశభక్తితో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ప్రపంచ దేశాలకు భారత రాజ్యాంగం దిక్సూచిగా మారింది అన్నారు. చేవెళ్ల నియోజకవర్గ ప్రజలందరికీ 77 వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల పిఎసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షుడు ఆగిరెడ్డి, మున్సిపల్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, మండల అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి, చేవెళ్ల మాజీ సర్పంచ్ శైలజ ఆగిరెడ్డి, మండల మహిళా అధ్యక్షురాలు దేవర సమత వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ గుండాల రాములు, ముడిమ్యాల పిఎసిఎస్ వైస్ చైర్మన్ మల్లేష్, మాజీ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మద్దెల శ్రీనివాస్, గొల్లగూడ సర్పంచ్ చెవుల నిర్మల నరసింహులు, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాండు యాదవ్, మాజీ ఉపసర్పంచ్ గంగి యాదయ్య, చేవెళ్ల డిటెక్టివ్ సిఐ ఉపేందర్, ఎస్సైలు తేజశ్రీ, వనం శిరీష సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మామిళ్ళ సత్తిరెడ్డి ని వరించిన మహానంది పురస్కారం

**అబ్దుల్లాపూర్ మెట్టు జనవరి 26 (ప్రజాజ్యోతి)**సమాజ సేవలో విశేష కృషి చేస్తున్న సేవాభావి వ్యక్తులను గుర్తించి జాతీయ స్థాయి పురస్కారాలను ప్రదానం చేసే కార్యక్రమం హనుమకొండలో ఘనంగా నిర్వహించారు.తెలుగు వెలుగు సాహితి వేదిక, విజయదారి ఫౌండేషన్, శ్రీశాంతి కృష్ణ సేవా సమితి, కాళోజి తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ ఆధ్వర్యంలో హనుమకొండలోని గ్రేటర్ ప్రెస్ క్లబ్ వేదికగా వివిధ రంగాల్లో సమాజానికి సేవ చేస్తున్న వారిని సత్కరించి పురస్కారాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో స్టూడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆఫ్ నార్కట్?పల్లి (స్వాన్) వ్యవస్థాపక అధ్యక్షులు, రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు మామిళ్ళ సత్తిరెడ్డి సేవలను గుర్తించి మహానంది అవార్డును అతిథుల చేతుల మీదుగా అందజేశారు. అనంతరం శాలువాతో ఘనంగా సన్మానించారు. పేద విద్యార్థుల కోసం 'స్వాన్'... సేవే లక్ష్యంగా ముందడుగు ఈ సందర్భంగా అవార్డు గ్రహీత మామిళ్ళ సత్తిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు ఎక్కువగా పేద, మధ్య తరగతి కుటుంబాల నుంచే ఉంటారని, చదువులో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలి పారు.ప్రధానోపాధ్యాయుడిగా పదవీవిరమణ చేసినప్పటికీ... పూర్వ విద్యార్థుల కోసం మరింత సేవ చేయాలనే సంకల్పంతోనే దాదాపు 1000 మంది పూర్వ విద్యార్థులతో 'స్వాన్' సంస్థను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. విద్య, వైద్య, ఆపదలో 'వేమున్నాం' అనే భరోసాస్వాన్ సభ్యులకు విద్య, వైద్య, ఆపద, అత్యవసర పరిస్థితుల్లో ఏ



సమస్య వచ్చి నా... "మీకు మేమున్నాం" అనే కొండంత భరోసా అందిస్తున్నామని పేర్కొన్నారు.ప్రభుత్వ పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థుల సంక్షేమం కోసం ప్రధానోపాధ్యాయుడు ఇలాంటి సంస్థను ఏర్పాటు చేసిన సందర్భం అరుదని తెలిపారు. స్వాన్ సేవే లక్ష్యంగా పనిచేస్తోందని, సభ్యుల సంఖ్య రోజురోజుకు పెరుగుతోందని వివరించారు. మహానంది అవార్డు రావడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ, ఈ గుర్తింపు స్వాన్ సేవలకు మరింత ఉత్సాహం కలిగిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు వెలుగు సాహితి వేదిక నిర్వాహకులు పోలోజు రాజ్ కుమార్, పొన్నేకంటి శ్రీనివాసచారి, యూట్యూబ్ స్టార్ ఆర్.ఎస్. నంద తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించిన బిజెపి నాయకులు



శేరిలింగంపల్లి నియోజకవర్గం,హఫీజ్ పేట్ డివిజన్ ఇంజనీర్ ఎన్ క్లేవ్ లో,ఆర్టీసీ కాలనీ క్రికెట్ గ్రౌండ్ వద్ద,రంగారెడ్డి అర్బన్ జిల్లా బీజేపీ మాజీ అధికార ప్రతినిధి డాక్టర్ అజిత్ సేనాపతి ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జాతీయ టెలికాం అడ్వైజరీ కమిటీ మెంబర్,బీజేపీ సీనియర్ నాయకులు పోరెడ్డి బుచ్చిరెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు,ఈ సందర్భంగా జాతీయ టెలికాం అడ్వైజరీ కమిటీ మెంబర్,బీజేపీ సీనియర్ నాయకులు పోరెడ్డి బుచ్చిరెడ్డి మాట్లాడుతూ... భారత రాజ్యాంగం మనకు ఇచ్చిన హక్కులు, కర్తవ్యాలను గుర్తు చేసుకునే రోజు గణతంత్ర దినోత్సవం,రాజ్యాంగ విలువలను కాపాడుతూ, దేశాభివృద్ధికి ప్రతి పౌరుడు బాధ్యతాయుతంగా ముందుకు సాగాలి,దేశ యువత ఉన్నత విద్యాను అభ్యసించి, మంచి ఉద్యోగాలు లేదు సొంత వ్యాపారాలు చేసి వోకల్ ఫర్ లోకల్ – మేక్ ఇన్ ఇండి యా ద్వారా భారతదేశ ఆర్థిక వ్యవస్థ బలోపేతం దిశగా తమ పాత్ర పోషించాలి, యువత చెడు వ్యసనాలకు డ్రగ్స్ వంటి వాటికి వెళ్లకుండా,డ్రగ్స్ రహిత దేశం కోసం పోరాటం చేయాలి అని అన్నారు,ఈ కార్యక్రమంలో హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు కైతాపురం జితేందర్,హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ సీనియర్ నాయకులు సజ్జ కోటేశ్వరరావు,దేవానంద్ యాదవ్, డివిజన్ బీజేపీ మాజీ అధ్యక్షులు శ్రీధర్ రావు,బీజేపీ జిల్లా మజ్దూర్ మోర్చా అధ్యక్షులు ఆళ్ల వరప్రసాద్ , బీజేపీ జిల్లా నాయకులు రాకేష్ దుభే,చందానగర్ డివిజన్ బీజేపీ మాజీ అధ్యక్షులు గొల్లపల్లి రామ్ రెడ్డి,చందానగర్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు గొల్లపల్లి శ్రీనివాస్ రెడ్డి,బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి నరసింహ రావు,బీజేపీ నాయకులు సత్యం,హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ ఉపాధ్యక్షులు మారెళ్ల వెంకటేశ్వర్లు,ప్రసాద్ పాత్రో , స్థానిక అసోసియేషన్ సభ్యులు మోహన్, రాజలింగం, శ్రీనివాస్,హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ కార్యదర్శి రాజు యాదవ్,సుబ్బారావు,డివిజన్ ఓబీసీ మోర్చా అధ్యక్షుడు నరసింహ యాదవ్, బీజేవైఎం డివిజన్ ప్రధాన కార్యదర్శి బాలరాజు, బీజేపీ నాయకులు సి హెచ్ శ్రీనివాస్,రామ్ రెడ్డి, రామకృష్ణ,నరసింహ మూర్తి,అమరేంద్ర,బీజేవైఎం నాయకులు మహేష్,కిరణ్,లోకేష్,నిఖిల్,స్థానిక మహిళలు,ప్రజలు పాల్గొన్నారు.

# షాబాద్ లో అంబేద్కర్ యువజన సంఘం సభ్యులతో కలిసి జెండా ఎగరవేస్తున్న షాబాద్ గ్రామ సర్పంచులు అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు

**షాబాద్ జనవరి 26(ప్రజాజ్యోతి)** షాబాద్ మండలంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు షాబాద్ మండల పరిధిలోని అన్ని గ్రామాలలో 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. షాబాద్ మండల తహశీల్దార్ కార్యాలయంలో ఎం ఆర్ఓ అన్వర్, ఎంపీడీఓ కార్యాలయంలో అపర్ణ, షాబాద్ పోలీస్ స్టేషన్ లో ఎస్ ఐ సతీష్, గ్రామ పంచాయతీ కార్యాలయంల అంబేద్కర్ యువజన సంఘాల నాయకులు పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... భారత ప్రభుత్వ చట్టం 1935 రద్దయిన సందర్భంగా ప్రతి సంవత్సరం జనవరి 26 న త్రివర్ణ పతాకాన్ని ఎగురవేయడం జరుగుతుందని అన్నారు. అలాగే భారత రాజ్యాంగ నిర్మాత డా. బి ఆర్ అంబేద్కర్ తెలిపిన సర్వసత్తాక, సామ్యవాద వ్యవస్థ, లౌకిక,ప్రజాస్వామ్య విధానాన్ని అమ లు చేయడానికి రాజ్యాంగ నిర్మాణం జరిగిందని అన్నారు. దేశ అభివృద్ధి కోసం పోరాడిన నాయకులను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. అలాగే గ్రామాల అభివృద్ధికి అ oదరూ కలిసి కృషి చేయాలని,అన్నారు. ఈ కార్యక్రమంలో తమ్మలి రవీందర్ రాజేందర్ గౌడ్. నక్క శ్రీనివాస్ గౌడ్ వెంకట్ యాదవ్ తొంట వెంకటయ్య వెంకటేష్ ముక్రం ఇమ్రాన్ వివిధ శాఖల



అధికారులు గ్రామస్తులు అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు వివిధ గ్రామాల వార్డు సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు మహంకాళి నగర్‌లో ఘనంగా నిర్వహణ



**శేరిలింగంపల్లి, జనవరి 26 (ప్రజాజ్యోతి)**: భారత దేశ 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని నిరుడి రాజు ఆధ్వర్యంలో మహంకాళి నగర్‌లో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా స్థానిక ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ , కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించి, గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ మాట్లాడుతూ...భారత రాజ్యాంగం కల్పించిన హక్కు లు, బాధ్యతలను ప్రతి పౌరుడు గౌరవిస్తూ దేశ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. స్వాతంత్ర్యం సాధించిన మహనీయుల త్యాగాలను గుర్తు చేసుకుంటూ, ప్రజాస్వా మ్య వ్యవస్థను మరింత బలోపేతం చేయాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. మహంకాళి నగర్ అభివృద్ధికి ప్రజల సహకారంతో ముందుకు సాగుతున్నామని, రానున్న రోజుల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు పాల్గొని జెండా పండుగను విజయవంతం చేశారు. జాతీయ గీతాలాపన, దేశభక్తి నినాదాలతో మహంకాళి నగర్ ప్రాంతం మార్మోగింది. కార్యక్రమం మొత్తం దేశభక్తి వాతావరణంలో ఉత్సాహంగా సాగింది. గణతంత్ర దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమం ప్రజల్లో దేశభక్తి భావాలను మరింత బలపరిచిందని నిర్వాహకులు తెలిపారు.

# 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా పలు బస్తీల్లో జాతీయ పతాక ఆవిష్కరణ: జంపన ప్రతాప్

**బోయిన్ పల్లి, జనవరి 26. (ప్రజా జ్యోతి):** 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ పలు ప్రాంతాల్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఒకటవ వార్డు పరిధిలోని కడక్‌పూర్, నేతాజీ నగర్, ప్లే గ్రౌండ్, బాపూజీ నగర్, పెద్దతోకట్ట, చిన్నతోకట్ట, సంజీవయ్య నగర్ తదితర బస్తీ కాలనీల్లో జాతీయ జెండాను ఎగురవేశారు. అలాగే ఆరవ వార్డు పరిధిలోని సీతారాం పురం, మహాత్మా నగర్ ప్రాంతాల్లో, మూడవ వార్డు పరిధిలోని మడఫోర్ట్, ఈద్గ అంబేద్కర్ నగర్, సిక్ విలేజ్ ప్రాంతాల్లో కూడా జాతీయ పతాక ఆవిష్కరణ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జంపన ప్రతాప్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ గౌరవిస్తూ ప్రజాస్వామ్య విలువలను పరిరక్షించాల్సిన అవసరం ఉందని తెలిపారు. దేశ అభివృద్ధికి ప్రతి పౌరుడు బాధ్యతాయుతంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డు మాజీ సభ్యులు పాండు యాదవ్, సాయిబాబా యాదవ్, క్రాంతి, ముకేశ్ యాదవ్, సురేష్, యాదగిరి, బండి శ్రీనివాస్, మునిరాజ్, జగదీష్, సత్యనారాయణ, సులేమాన్, బద్రుద్దీన్, జోసెఫ్ ఆటో స్టాండ్



ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# మల్లప్పగుట్టపై తాహసిల్దార్ ప్రత్యేక పూజలు



**తలకొండపల్లి జనవరి26 (ప్రజాజ్యోతి):** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలంలోని చెన్నారం గ్రామ సమీపంలో ఎత్తైన కొండలపై వెలసిన శ్రీ మల్లప్పగుట్ట మల్లికార్జున స్వామి దేవాలయంలో సోమవారం గణతంత్ర దినోత్సవం వేడుకలను పురస్కరించుకొని తలకొండపల్లి తహసిల్దార్ రమేష్, డిప్యూటీ తహసిల్దార్ సంతోష్,మరియు వారి కార్యాలయ సిబ్బంది శివునికి అభిషేకం కార్యక్రమాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా చెన్నారం సర్పంచ్ రజిత రాజు తాహసిల్దార్,డిప్యూటీ తహసిల్దారులను పూలమాలలు శాలువాలతో సన్మాని oచారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి విశ్వేశ్వర శర్మ,చెన్నారం వార్డు సభ్యులు కోగురు బుచ్చిరెడ్డి,నాయకులు కోగురు మల్లారెడ్డి,అశోక్,చంద్రకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్తు సరఫరాలో అంతరాయం

**తలకొండపల్లి జనవరి26 (ప్రజాజ్యోతి):** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని వెల్జాల్ విద్యుత్ ఉప కేంద్రంలో మరమ్మత్తులు చేస్తుండ్రంతో నేడు ఉదయం 7:30 నుంచి 11:30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు తలకొండపల్లి ఏఈ విజయకుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. వెల్జాల్,చౌధర్ పల్లి,మాదాయిపల్లి ,వెంకటాపూర్,అంతారం,జూలపల్లి గ్రామాలలో విద్యుత్ సరఫరా నిలిచిపోతుందని వినియోదారులు గమనించి సహకరించాలని ఏఈ కోరారు.

# ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్ లో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్లలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. భారత రాజ్యాంగం 1950 జనవరి 26వ తేదీన అమలులోకి వచ్చిన చారిత్రక సందర్భాన్ని గౌరవిస్తూ పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ లలో జాతీయ పతాకాన్ని ఎగురవేసి గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ప్రజలకు మరింత సమీపంగా పోలీసులు ఉండాలనే సందేశాన్ని ఈ వేడుకల ద్వారా చాటి చెప్పారు. పోలీసులు శాంతి భద్రతల పరిరక్షణతో పాటు ప్రజలకు సేవ చేయడంలో ఎల్లప్పుడూ ముందుంటామని ఈ సందర్భంగా తెలియజేశారు. డీసీపీ సైబర్ క్రైమ్ ఏసీబీ ఎల్బీనగర్ ఎసిబి కార్యాలయం మరియు సైబర్ క్రైమ్ సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# గణతంత్ర దినోత్సవం లో పాల్గొన్న నిరుడి కిరణ్ కుమార్ ముదిరాజ్



**శేరిలింగంపల్లి, జనవరి 26 (ప్రజాజ్యోతి):** గణతంత్ర దినోత్సవ వేడుకలు లో పాల్గొన్న నీరుడి కిరణ్ కుమార్ ముదిరాజ్ జెండా అనంతరం విద్యార్థులకు బహుమతుల ప్రదానం చేశారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని రాయదుర్గంలోని శ్రీ సత్య సాయి ప్రశాంతి స్కూల్?లో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర బీసీ యువగలం అధ్యక్షులు నీరుడి కిరణ్ కుమార్ ముదిరాజ్ పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం వివిధ రంగాల్లో ప్రతిభ చాటిన విద్యార్థులను అభినందించి బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పిల్లలు, తల్లిదండ్రులు గణతంత్ర దినోత్సవంలో పాల్గొన్నారు.

# 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి తో కలిసి మన జి ఎస్ ఐ డివిజన్ పరిధిలోని రాక్ టౌన్ కాలనీ మరియు సాయినగర్ కాలనీ కమ్యూనిటీ హాల్ ప్రాంగణాలలో జరిగిన జెండా ఆవిష్కరణ వేడుకలలో పాల్గొనడం జరిగింది. అనంతరం లెక్చరర్స్ కాలనీ డివిజన్ మరియు మన్సూరాబాద్ డివిజన్ పరిధిలలోని కాలనీ అసోసియేషన్స్ ఆహ్వానాల మేరకు పలు కాలనీలలో జెండా ఆవిష్కరణ కార్యక్రమాలలో పాల్గొనడం జరిగింది. వీరభద్ర నగర్ కాలనీ శ్రీదుర్గా నగర్ కాలనీ ఆదిత్య నగర్ కాలనీవీరభద్రా నగర్ కాలనీలో మా జక్కిడి చారిటబుల్ ట్రస్ట్ తరఫున నిర్వహించిన మెగా రంగోలి పోటీలో గెలిచిన విజేతలకు నగదు బహుమతులను మరియు పోటీలో పాల్గొన్న ప్రతీ ఒక్కరికి కన్సోలేషన్ బహుమతులను అందించడం జరిగింది. ఈ కార్యక్రమాలలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, నాయకులు, కార్యకర్తలు, కాలనీ సంక్షేమ సంఘం వారు, పెద్దలు, కాలనీ వాసులు, మహిళామణులు, యువత తదితరులు పాల్గొన్నారు



# ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం భారతదేశం

**-రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**

**- రాజేంద్రనగర్ నియోజకవర్గంలో గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**

**రాజేంద్రనగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జెండా ఆవిష్కరించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**



**రాజేంద్రనగర్, జనవరి 26 (ప్రజా జ్యోతి)** ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం భారతదేశం అని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాలలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పాల్గొని అనంతరం రాజేంద్రనగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎందరో మహనీయుల పోరాట ఫలితంగా మనకు స్వాతంత్రం వచ్చిందని, స్వతంత్ర భారతంలో ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా బ్రతకాలని ఉద్దేశంతో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ లాంటి మహనీయులు రాజ్యాంగాన్ని రచించి మన ముందుకు తెచ్చారని, ఫలితంగానే ఈరోజు ఈ పాలన వ్యవస్థ కొనసాగుతుందని వెల్లడించారు. భిన్నత్వంలో ఏకత్వం గా సాగే ఈ ప్రజాస్వామ్య దేశంలో భారత రాజ్యాంగ నిర్మాత అన్ని వర్గాలను దృష్టిలో పెట్టుకొని హక్కులను అందించారని గుర్తు చేశారు. ప్రపంచంలో ఉన్న రాజ్యాంగాలన్నింటిని క్రోడీకరించి సరళమైన, కట్టుదిట్టమైన రాజ్యాంగాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరికి హక్కులతో పాటు బాధ్యతలు కూడా ఉండాలని, సామాజిక వాదంతో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. మన దేశంలో స్వాతంత్ర దినోత్సవం, గణతంత్ర దినోత్సవం అతి ముఖ్యమైన పండుగలని ఆయన అన్నారు. భారతమాతను, భారతదేశాన్ని గౌరవిస్తూ ప్రతి పౌరుడు ముందుకు సాగి దేశ గౌరవాన్ని నిలబెట్టాలని ఆయన పిలుపునిచ్చారు.

# దేవాలయం పవిత్రతకు భంగం కలిగే విధంగా ప్రీ వెడ్డింగ్ షోలు

**-నర్కుడ గ్రామ యువకులు**

**అమ్మపల్లి దేవాలయం వద్ద ఫ్రీ వెడ్డింగ్ షో బంద్ చేయాలని నర్కుడ యువకులు దేవాలయం ముందు ఆందోళన ధర్నా అమ్మపల్లి దేవాలయ ఈవో రామ శర్మకు వినతిపత్రం అందించిన యువకులు**



**రాజేంద్రనగర్, జనవరి 26 (ప్రజా జ్యోతి)** దేవాలయం పవిత్రతకు భంగం కలిగే విధంగా ప్రీ వెడ్డింగ్ షోలు నిర్వహిస్తున్నారని నర్కుడ గ్రామ యువకులు అన్నారు.
రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం నర్కుడ గ్రామ పంచాయతీ పరిధిలోని శ్రీ కోదండ రామచంద్రస్వామి (అమ్మపల్లి) దేవాలయం వద్ద ఫ్రీ వెడ్డింగ్ షోలు బంద్ చేయాలని కోరుతూ గ్రామానికి చెందిన యువకులు పార్టీలకతీతంగా దేవాలయం ముందు జై శ్రీరామ్ అంటూ నినాదాలు చేస్తూ ధర్నాకు దిగారు దేవాలయ ఈవో తో భాగ్యవాదానికి దిగారు. అనంతరం ఈవో రామ శర్మకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత 500 సంవత్సరాల ఎంతో పవిత్రమైన దేవాలయం శ్రీ కోదండ రామచంద్రస్వామి దేవాలయం అన్నారు. ఇలాంటి దేవాలయ పవిత్రతకు భంగం కలిగే విధంగా ఫ్రీ వెడ్డింగ్ షోలు నిర్వహిస్తున్నారన్నారు. దేవాలయం అంటేనే ఎంతో పవిత్రమైన దేవాలయం అని దేవాలయం వద్ద అశ్లీలంగా వెడ్డింగ్ షోలు నిర్వహిస్తూ దేవాలయ మండపాలపై విక్కి ఫోటోలు వీడియోలు తీయడం ఎంతవరకు సమంజసమన్నారు. హిందువుల సంస్కృతి సాంప్రదాయాలకు నిలయంగా మసులుకోవలసిన దేవాలయం వద్ద ఇలాంటి షోలు చేయడం మానుకోవాలన్నారు. ఇప్పటికైనా దేవాలయ ఈవో అధికారులు ఫ్రీ వెడ్డింగ్ షోలను నిలిపివేయకుంటే తరిమి కొడతామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీలకతీతంగా వార్డు సభ్యులు,యువకులు తదితరులు పాల్గొన్నారు. అమ్మపల్లి దేవాలయం ఈవో రామ శర్మ మాట్లాడుతూ ఈ దేవాలయం వద్ద కథ కొన్ని సంవత్సరాలనుండి ఫ్రీ వెడ్డింగ్ షోలో నిర్వహించడం జరుగుతుందన్నారు. కానీ ఈరోజు దేవాలయం వద్ద ఫ్రీ వెడ్డింగ్ సోలో నిర్వహించొద్దని గ్రామస్తులు, యువకులు ఫిర్యాదు చేయడం జరిగిందని, ఈ ఫిర్యాదును పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి వారి ఆదేశాల మేరకు నడుచుకుంటామన్నారు.

# దావీదు అంత్యక్రియలకు ఆర్థిక సాయం

**-రూ. 10 వేలు ఆర్థిక సాయం చేసిన జాం రవి**

**శామీర్ పేట్, జనవరి 26,(ప్రజాజ్యోతి)** మూడు చింతలపల్లి మున్సిపాలిటీ 4వ వార్డులో దావీదు అనారోగ్యంతో సోమవారం మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న మూడుచింతలపల్లి మాజీ సర్పంచ్ జాం రవిదావీదు పార్థివ దేహానికి నివాళు లార్పించారు. బాధిత కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. దావీదు మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. అంత్యక్రియల నిమిత్తం కుటుంబ సభ్యులకు రూ. 10వేల ఆర్థిక సాయం అందజేశారు. ధైర్యంగా ఉండాలని భరోసా ఇచ్చారు. నేను పదవిలో ఉన్నా లేకున్నా నిరుపేదలకు ఎల్లవేళల అండగా ఉంటానని ఆయన తెలిపారు.



# రెపరెపలాడిన మువ్వన్నెల జెండా




**శామీర్ పేట్, జనవరి 26,(ప్రజాజ్యోతి)** ఉమ్మడి శామీర్ పేట్ లోని మూడు చింతలపల్లి, అలియాబాద్ మున్సిపాలిటీలో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. దేశభక్తి గీతాలు జాతీయ స్ఫూర్తిని రగిలించాయి. ప్రతి వ్యక్తిలో జాతీయ భావం ఉప్పొంగింది. సోమవారం మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా మూడుచింతలపల్లి, అలియాబాద్, శామీర్ పేట్ వ్యాప్తంగా 77వ గణతంత్ర వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. చిన్నా పెద్దా తేడా లేకుండా గణతంత్ర వేడుకల్లో పాల్గొని సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో, పాఠశాలలు, విద్యాసంస్థలు, పార్టీ కార్యాలయాలు, ప్రధాన కూడళ్ల వద్ద మూడురంగుల జెండాను అధికారులు,మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు జాతీయ జెండా ను ఎగురవేశారు. మూడుచింతలపల్లి మున్సిపాలిటీ కార్యాలయంలో కమిషనర్ పవన్ కుమార్, అలియాబాద్ మున్సిపాలిటీ కార్యాలయంలో చంద్రశేఖర్, మూడుచింతలపల్లి, శామీర్ పేట్ తహసీల్దార్ కార్యాలయాల వద్ద మహ్మద్ గులాం ఇద్రిస్, సుచరిత, శామీర్ పేట్ పోలీస్ స్టేషన్ లో సీఐ శ్రీనాథ్, జినోమ్ వ్యాలీ పోలీస్ స్టేషన్ సీఐ గురువయ్య గౌడ్ లు త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. స్థానిక ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, కుల సంఘాల నేతలు, విద్యార్థిని విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ సర్పంచ్ వెంకట్ యాదవ్ జన్మదిన వేడుకలు



**షాబాద్ జనవరి 26 (ప్రజాజ్యోతి)** షాబాద్ మాజీ సర్పంచ్ వెంకటయ్య జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. వివిధ గ్రామాల సర్పంచులు మండల నాయకులు పెద్ద ఎత్తున కలిసి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున బర్డే వేడుక లు జరుపుకున్నారు ఆయనకు కేక్ కటింగ్ చేయించి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ప్రతి ఒక్కరు ఆయనను దీవించారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సర్పంచ్ తమ్మలి రవీందర్ జడల రాజేందర్ గౌడ్ నక్క శ్రీనివాస్ గౌడ్ గోపాల్ టిఆర్ఎస్ నాయకుడు తొంట వెంకటయ్య మాసాని అనంత రాములు సతీష్ రాజు కిరణ్ . రామచందర్ నాగర్ కుంట యూత్ లీడర్ విజయ్ వివిధ నాయకులు పాల్గొన్నారు.

# రేపు శిక్ష ఉన్నతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో కుట్టు మిషన్లు,తోపుడు బండ్లు,ట్రై సైకిళ్లు పంపిణీ

**– ముఖ్య అతిథులుగా హాజరుకానున్న కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి,అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ,రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డిలు...**



**తలకొండపల్లి జనవరి26 (ప్రజాజ్యోతి):** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల కేంద్రంలో రేపు బుధవారం ఉదయం 11:00 గంటలకు దేవకీ గార్డెన్లో శిక్ష మరియు ఉన్నతి,చేతన ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే కుట్టు మిషన్లు,కూరగాయల తోపుడు బండ్లు,వికలాంగుల కోసం ట్రై సైకిండ్లు పంపిణీ కార్యక్రమానికి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి,అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణతో పాటు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరవుతున్నట్లు ఉన్నతి శిక్ష ఫౌండేషన్ చైర్మన్ ఎర్ర.సుధాకర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి రేపు బుధవారం ఉదయం నిర్వహించే కార్యక్రమానికి హాజరుకావాలని ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఎర్ర.శ్రీనివాసరెడ్డి,ఫౌండేషన్ సెక్రటరీ చీపునుంతల మాజీ సర్పంచ్ బండి.రఘుపతి వినతి పత్రం అందజేశారు. మండలంలోని నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఫౌండేషన్ సభ్యులు కోరుతున్నారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో ఆమనగల్ ఎంఆర్ఎఫ్ షోరూమ్ యాజమాన్యులు ఏమిరెడ్డి రంగారెడ్డి తదితరులు ఉన్నారు.

## క్రీడాకారులు గెలుపు ఓటములను క్రీడాస్ఫూర్తితో సమానంగా తీసుకోవాలి

**-రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**



**రాజేంద్రనగర్, జనవరి 26 (ప్రజా జ్యోతి)** క్రీడాకారులు గెలుపు ఓటములను క్రీడాస్ఫూర్తితో సమానంగా తీసుకోని ముందుకు సాగాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పేర్కొన్నారు. సోమవారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ లో నవజ్యోతి యరాత్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రీడా పోటీల కార్యక్రమానికి అతిథిగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పాల్గొని వాల్ బాల్, ఖోఖో, కబడ్డి క్రీడాకారులను అభినందించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడాలు మానసిక ఉల్లాసంతో పాటు ఐక్యమత్యాన్ని పెంపొందిస్తాయని అన్నారు. నవజ్యోతి యూత్ క్లబ్ సభ్యులు యువత కోసం క్రీడాపోటీలు నిర్వహించడం. అభినందనీయమని వారికి, క్రీడాకారులకు తనవంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడు ఉంటాయని అన్నారు. యువకులు క్రీడా పోటీలో రాణించాలని అన్నారు.

## సంచార పశు వైద్యశాల సేవలకు జిల్లా స్థాయి గుర్తింపు

**- చేవెళ్లలో రైతులకు నిరంతర సేవలు**

**- డా. మనీషా బృందానికి ప్రశంసా పత్రం**



**చేవెళ్ల, జనవరి 26 (ప్రజా జ్యోతి):** చేవెళ్ల నియోజకవర్గంలో 1962 సంచార పశు వైద్యశాల ద్వారా రైతులకు నిరంతర పశువైద్య సేవలు అందిస్తున్న డా. మనీషా, పారావెట్ రాజు, పైలట్ పీ. మనోహర్?లకు గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా స్థాయి ప్రశంసా పత్రం లభించింది. 2025--2026 సంవత్సరానికి గాను పశువైద్య రంగంలో వారు అందించిన విశిష్ట సేవలకు గుర్తింపుగా రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా వైద్యాధికారి లలితా దేవి చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా డా. మనీషా బృందం మాట్లాడుతూ.. జిల్లా స్థాయి గుర్తింపు లభించడం ఎంతో సంతోషకరమని తెలిపారు. చేవెళ్ల నియోజకవర్గంలో రైతులకు ఎప్పుడూ అందుబాటులో ఉంటూ, పశువులు అనారోగ్యానికి గురైన సందర్భాల్లో నిరంతర వైద్య సేవలు అందిస్తున్నామని పేర్కొన్నారు. తమ సేవలను గుర్తించి ప్రభుత్వం జిల్లా స్థాయి ప్రశంసా పత్రం అందజేయడం తమకు మరింత బాధ్యతను పెంచిందని తెలిపారు.

## తలకొండపల్లి పోలీస్ స్టేషన్‌లో జాతీయ పతాకావిష్కరణ

**- జాతీయ పతకాన్ని ఆవిష్కరించిన ఎస్ఐ ఏ. శ్రీకాంత్**




**తలకొండపల్లి జనవరి 26 (ప్రజాజ్యోతి);** తలకొండపల్లి మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ ఏ. శ్రీకాంత్ ఆధ్వర్యంలో సోమవారం 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు. అనంతరం ఎస్ఐ ఏ. శ్రీకాంత్ మాట్లాడుతూ..గణతంత్ర దినోత్సవం మన రాజ్యాంగ విలువలను ప్రజాస్వామ్య వ్యవస్థను గుర్తు చేస్తూ మహాతరమైన రోజు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ కే. శేఖర్,ఏఎస్ఐ విష్ణు వర్ధన్ రెడ్డి,సిబ్బంది మహేష్,నిరంజన్,శ్రీను,కృష్ణయ్య,జాషువా తదితరులు ఉన్నారు.

# మహేశ్వర సర్పంచ్ తండ్రి అంజయ్య జ్ఞాపకార్థం వాటర్ ట్యాంక్

**పేదప్రజల కోసం స్వర్గలోక వాహనం విరాళంగా అందజేసిన మహేశ్వరం గ్రామ సర్పంచ్ మునగపాటి నవీన్**

**ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్న మహేశ్వరం గ్రామ సర్పంచ్ మునగపాటి నవీన్**

**మహేశ్వరం, జనవరి 26, (ప్రజా జ్యోతి)** గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మునగపాటి నవీన్ సర్పంచ్ మాజీ వైస్ ఎంపీపీ మునగపాటి స్వప్న మునగపాటి ప్రవీణ్ మునుగపాటి ప్రసాద్ 10లక్షల సొంతనిధులతో మా తండ్రి మునగపాటి అంజయ్య జ్ఞాపకార్థం వాటర్ ట్యాంక్, అంత్యక్రియలలో నిరుపేదలకు చేదోడుగా ఉండే విధంగా స్వర్గలోక వాహనం విరాళంగా ఇవ్వడం జరిగిందని మహేశ్వరం గ్రామ సర్పంచ్ మునగపాటి నవీన్ తెలిపారు. సందర్భంగా సర్పంచ్ నవీన్ మాట్లాడుతూ గ్రామ ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చడం జరుగుతుందని గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమైన లక్ష్యం అని సర్పంచ్ నవీన్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జోరల రమేష్ వార్డు సభ్యులు,గ్రామ పెద్దలు మాజీ సర్పంచ్ స్వర్ణగంటి ఆనందం, శ్రీ శివగంగ ఆలయ చైర్మన్ అల్లే కుమార్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అల్లే బిక్షపతి, మాజీ వైస్



ఎంపీపీ మునగపాటి స్వప్న నవీన్, మాజీ పిఏసీఎస్ చైర్మన్ పోతర్ల అంబయ్య యాదవ్, మాజీ ఎంపీటీసీ సభ్యులు పోతర్ల సుదర్శన్ యాదవ్, నాయకులు కర్రోళ చంద్రయ్య ముదిరాజ్,సత్తార్, మాజీ శివగంగా చైర్మన్లు కాకి కుమార్ ముదిరాజ్, నిమ్మగూడెం సుధీర్ గౌడ్, మాజీ కో ఆప్షన్ సభ్యుడు ఆదిల్ అలీ, ఇందిరమ్మ కమిటీ సభ్యుడు స్వర్ణఖంటి సుభాష్, దత్తు నాయక్, ఫరీద్,ఏపూరి రాజు, బంగారి గల్ల లాజర్, కటికల పరమేష్ మిద్దింటి యాదగిరి, అల్లే శ్రీశైలం, కట్నం పర్వతాలు, జటావత్ హనుమంతు, కృష్ణ,మిద్దింటి బాల్రాజ్,తెల్జరి శ్రీశైలం, గుర్రం బిక్షపతి, పూజారి శ్యామ్ పంతులు పంచాయతీ కార్యదర్శి ఎస్ సుజాత గ్రామ పెద్దలు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# రాజ్యాంగం కల్పించిన హక్కులను కాపాడుకోవడమే నిజమైన దేశభక్తి

**–సిపిఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య**

**శంషాబాద్‌లో సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా గణతంత్ర వేడుకలు**

**శంషాబాద్ లో జాతీయ జెండా ఎగరవేసిన సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య**



**రాజేంద్రనగర్, జనవరి 26 (ప్రజా జ్యోతి)** రాజ్యాంగం కల్పించిన హక్కులను కాపాడుకోవడమే నిజమైన దేశభక్తి అని సిపిఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య అన్నారు. 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని రంగారెడ్డి జిల్లా శంషాబాద్‌లో భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. సిపిఐ కార్యాలయ ఆవరణలో సిపిఐ జాతీయ సమితి సభ్యులు, రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పాలమకుల జంగయ్య జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడంతూ, గణతంత్ర దినోత్సవం దేశ ప్రజాస్వామ్యానికి ప్రతీక అని అన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను కాపాడుకోవడమే నిజమైన దేశభక్తి అని, కార్మిక వర్గం హక్కుల కోసం సిపిఐ నిరంతరం పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. దేశ అభివృద్ధికి కార్మికులే మూల స్తంభమని చెప్పారు. అసంఘటిత కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు సంఘటిత పోరాటాలు అవసరమని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర నాయకులు పానుగంటి పర్వతాలు, జిల్లా కమిటీ సభ్యులు యాదగిరి,మండల కార్యదర్శి నర్రగిరి,భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు అన్నెపు ప్రభు ముదిరాజ్,ఏఐటీయూసీ మండల కార్యదర్శి జిలకర రాజు, నాయకులు నరేష్ నాయక్, ప్రవీణ్ కుమార్ గౌడ్, రాజేందర్ గౌడ్, శివారెడ్డి, ఎద్దుల శీను, శేఖర్ శీను, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగం మన దేశానికి మార్గదర్శకం

**– మువ్వన్నెల జెండాను ఆవిష్కరించిన సాధు ప్రతాప్ రెడ్డి**

**కూకట్ పల్లి, జనవరి 26 (ప్రజా జ్యోతి) :** మన భారత రాజ్యాంగం దేశానికి గర్వకారణమని బాలాజీ నగర్ హౌసింగ్ బోర్డ్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు సాధు ప్రతాప్ రెడ్డి అన్నారు. సోమవారం కూకట్ పల్లి నియోజకవర్గం బాలాజీ నగర్ డివిజన్ లో బాలాజీ నగర్ హౌసింగ్ బోర్డ్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు సాధు ప్రతాపరెడ్డి పతాకావిష్కరణ చేసి గత ఐదు రోజుల నుండి జరిగినటువంటి క్రీడా పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ మెంబర్స్ కాలనీ పెద్దలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు, . ఈ సందర్భంగా సాధు ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ ఎందరో స్వాతంత్ర పోరాట యోధుల త్యాగమే మనం అనుభవిస్తున్న స్వాతంత్ర్యం అన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద రిపబ్లిక్ దేశంగా భారత్ వెలుగొందటం మనందరికీ గర్వకారణమన్నారు. అనంతరం బాలాజీ నగర్ ప్రతి వీధిలో బైక్ ర్యాలీ నిర్వహించి,




భారత్ మాతాకీ జై అంటూ నినాదాలు చేస్తూ దేశభక్తిని చాటారు. ఈ కార్యక్రమంలో కమిటీ మెంబర్స్, కాలనీ పెద్దలు, మహిళలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## గణతంత్ర స్ఫూర్తిని ప్రతి ఒక్కరు గౌరవించాల్సిన బాధ్యత మనపై ఉంది

**త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించిన ఏ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి**

**బాలానగర్, జనవరి 26 (ప్రజా జ్యోతి) :** 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా కూకట్?పల్లి నియోజకవర్గ పరిధిలోని బాలానగర్ డివిజన్ రాజీవ్ గాంధీ నగర్ లో ఖాదర్, రుక్మొద్దీన్, మాదరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణతంత్ర దినోత్సవ వేడుకలలో స్థానిక ప్రజలు, కాంగ్రెస్ కుటుంబ సభ్యులతో కలిసి ఏ బ్లాక్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బాలానగర్ డివిజన్ అధ్యక్షుడు మధు గౌడ్, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మైనారిటీ కో-ఆర్డినేటర్ అడ్వకేట్ హుస్సేన్, ఏ బ్లాక్ ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ బందీగా బాలనర్సింహా, మేడ్చల్ డిస్ట్రిక్ట్ ఫిషర్మన్ కమిటీ వైస్ చైర్మన్, బాలానగర్ ముదిరాజ్ అధ్యక్షుడు ఆకుల నరేందర్ ముదిరాజ్, డివిజన్ ఓబీసీ సెల్ అధ్యక్షుడు నరేష్ కుమార్, డివిజన్ ఉపాధ్యక్షులు మాదారి శ్రీనివాస్, ముప్పురి బాలరాజు, సీనియర్ సభ్యులు పి తిరుపతయ్య యాదవ్, ఎండీ. హలీమ్ భాయ్, వాహద్, శంకర్ గౌడ్, డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అర్షద్ సోను తదితరులు పాల్గొన్నారు.



# ఎందరో మహానుభావుల కృషితో ఏర్పడిన రాజ్యాంగ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**– భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికీ ప్రాథమిక హక్కులతో సాధికారత కల్పించింది**
**– పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం**



**కూకట్ పల్లి, జనవరి 26 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గంలో 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని కైతలపూర్, బాలాజీనగర్, గాయత్రినగర్, బాలానగర్, ప్రకాశం నగర్ డివిజన్ లలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించిన గణతంత్ర వేడుకలకు పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం ముఖ్య అతిధిగా హాజరై మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి, స్థానిక నాయకులతో కలసి జాతీయ జెండాలు ఆవిష్కరించి, జాతీయ గీతాన్ని ఆలాపించారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ భారత రాజ్యాంగం మన దేశానికి మార్గదర్శకమని, సమానత్వం, న్యాయం, సౌభ్రాతృత్వం వంటి విలువలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని పేర్కొన్నారు. దేశంలో భిన్నత్వంలో ఏకత్వం, వివిధ జాతులు, మతాలు, కులాలు, పౌరహక్కులు అన్ని వర్గాలను దృష్టిలో పెట్టుకొని సామజిక న్యాయం జరగాలని, రాజ్యాంగం అంబేద్కర్ రూపొందించారన్నారు. గణతంత్ర స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ గౌరవించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలాజీనగర్ డివిజన్ అధ్యక్ష్యులు కృష్ణ రాజ్ పుత్, అల్లాపూర్ డివిజన్ అధ్యక్షులు మొయినుద్దీన్, గణేష్ నగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు పన్నాల రాజశేఖర్ రెడ్డి, బాలయ్య, మస్తాన్ రెడ్డి, శేఖర్ గజానంద్, హేమంత్, సృంజిత్ గౌడ్, అరుణ్ గౌడ్, బాలాజీ మనోహర్, అశోక్, శ్రీనివాస్ రెడ్డి, రమాదేవి, పులి శ్రీకాంత్ పటేల్, పులి శివకుమార్ గౌడ్, మాట్టే ప్రసన్న కుమార్, మహేందర్, రాము గౌడ్, మధు మోహన్, శ్రీకాంత్ ముదిరాజ్, జహంగీర్, సుంకన్న, విట్టల్ రెడ్డి, కనకయ్య, జమీల్, పవన్, జిబిన్, జావీద్ అలీ, పర్వేజ్, రాకేష్, స్వర్ణలత, నరేష్ ముదిరాజ్, దీపిక, అనుశ్రీ, విద్యాధర శర్మ, జలంధర్, ఎన్ వి ఆర్ శాస్త్రి, విశ్వనాధ్ శర్మ, యాదగిరి, నాగరాజు గౌడ్, ఈశ్వర్ రావు, బండి జనార్ధన్, యాదిరెడ్డి, నాగేశ్వరరావు, ప్రసాద్ గౌడ్, వీరేశం, దామోదర్, అశోక్, బాల్రాజ్, సాయిబాబా, మల్లేష్, శ్రీను, ప్రదీప్, వెంకటేష్ సీనియర్ నాయకులు, స్థానికి కాలనీవాసులు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# స్వాతంత్ర్యం సాధించిన మహనీయులను మరించుకుంటూ, ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయాల్సిన బాధ్యత మన అందరిపై ఉంది

**–పీఏసీ చైర్మన్, ఇది ఎప్పుడు శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ**



**కూకట్ పల్లి, జనవరి 26 (ప్రజా జ్యోతి) :** భారత దేశ 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని నిరుడి రాజు ఆధ్వర్యంలో మహంకాళి నగర్?లో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా స్థానిక ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించి, గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ మాట్లాడుతూ భారత రాజ్యాంగం కల్పించిన హక్కులు, బాధ్యతలను ప్రతి పౌరుడు గౌరవిస్తూ దేశ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. స్వాతంత్ర్యం సాధించిన మహనీయుల త్యాగాలను గుర్తు చేసుకుంటూ ప్రజాస్వామ్య వ్యవస్థను మరింత బలోపేతం చేయాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. మహంకాళి నగర్ అభివృద్ధికి ప్రజల సహకారంతో ముందుకు సాగుతున్నామని, రానున్న రోజుల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు, మహిళలు, యువత, పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు పాల్గొని జెండా పండుగను విజయవంతం చేశారు. జాతీయ గీతాలాపన, దేశభక్తి నినాదాలతో మహంకాళి నగర్ ప్రాంతం మార్మోగింది. కార్యక్రమం మొత్తం దేశభక్తి వాతావరణంలో ఉత్సాహంగా సాగింది. గణతంత్ర దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమం ప్రజల్లో దేశభక్తి భావాలను మరింత బలపరిచిందని నిర్వాహకులు తెలిపారు.

# పాపిరెడ్డి నగర్ శ్రీ వీరాంజనేయ శివాలయం వద్ద ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**–త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించిన చిట్టి రెడ్డి శ్రీధర్ రెడ్డి**

**కూకట్ పల్లి, జనవరి 26 (ప్రజా జ్యోతి) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం, కూకట్ పల్లి డివిజన్, పాపిరెడ్డి నగర్ లోని శ్రీ వీరాంజనేయ శివాలయం వద్ద 77 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా పాపిరెడ్డి నగర్ కాంటెస్టింగ్ అధ్యక్షులు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి జాతీయ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ ఈరోజు మనం ఇంత సంతోషంగా, స్వేచ్ఛగా ఉన్నామంటే అలనాడు బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగ ఫలితమే అని అన్నారు. భారతీయులం ప్రతీ ఒక్కరం వారిని స్మరించుకోవాల్సిన అవసరం ఉందని శ్రీధర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో పాపిరెడ్డి నగర్ సీనియర్ నాయకులు కేశిరెడ్డి హనుమంత రెడ్డి, చర్ల రామ కృష్ణా రెడ్డి, మాయ రాజయ్యా, గడ్డం రాజేశ్వర్ రెడ్డి, దొడ్ల రామి రెడ్డి, సింగిరెడ్డి భూపాల్ రెడ్డి, మాయ బాలనర్సయ్యా, చిట్టిరెడ్డి గోపాల్ రెడ్డి, డాకురి అక్కిరెడ్డి, ఎడ్ల సంపత్ రెడ్డి, తడికల రాజీ రెడ్డి, వావిళ్ళ బుగ్గయ్యా, మల్లేశ్ యాదవ్, శరత్ రెడ్డి, వీరన్న, రొండ్ల రవీందర్ రెడ్డి, సాయి బాబా, రమేష్ గుప్త, దొడ్ల సాయి రెడ్డి, మోహన్ రెడ్డి, తిరుపతి రెడ్డి, స్వామి, రాజిరెడ్డి, నరహరి గౌడ్, మహేందర్ రెడ్డి, డాకురి రాజేందర్ రెడ్డి, మల్లికార్జున్, వెంకట్ రెడ్డి, లక్ష్మణ్ మెస్త్రీ, జైపాల్ రెడ్డి, ఇంద్ర సేనా రెడ్డి, రాములు, మల్లారెడ్డి, భాస్కర్, శ్రీనివాస్ రెడ్డి, చంద్రారెడ్డి, వెంకటేష్, స్వామి, నాగరాజు, రవి, దామోదర్ రెడ్డి, నర్సింహులు, గోవర్ధన్ రెడ్డి, మహేష్, వెంకట్ రెడ్డి, రవి, కృష్ణా రెడ్డి, భాస్కర్, ప్రకాష్, సోమి రెడ్డి, రాజు, ఇతర కాలనీ నాయకులు ప్రజలు పాల్గొన్నారు.



చీపునుంతలలో జాతీయ పతాకాన్ని ఎగురవేస్తున్న సర్పంచ్ గుజ్జుల లక్ష్మమ్మ ఆశన్న



గణతంత్ర దినోత్సవ సందర్భంగా బహుమతులు ప్రదానం చేస్తున్న లింగారావుపల్లి సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డి



వెల్జాల్‌లో జాతీయ పతాకాన్ని ఎగురవేస్తున్న సర్పంచ్ రాములమ్మ

# ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**జాతీయ జెండాను ఆవిష్కరించిన ఎర్రబెల్లి సతీష్ రావు**



**కూకట్ పల్లి, జనవరి 26 (ప్రజా జ్యోతి) :** 77వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం, అల్విన్ కాలనీ డివిజన్, షంషీగూడ డివిజన్ ల లోని పలు కాలనీలలో జాతీయ జెండాని ఆవిష్కరించి ప్రజలందరికి శేరిలింగంపల్లి బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు ఘనతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపుతూమన దేశ గణతంత్ర దినోత్సవ ప్రత్యేకత, ప్రాముఖ్యతల గురించి ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా డివిజన్ ల బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లు, ఆయా కలనీల వాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**కూకట్ పల్లి, జనవరి 26 (ప్రజా జ్యోతి) :** శేర్లింగంపల్లి, నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోగల రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను అధ్యక్షులు, కార్యదర్శి జాతీయ జెండాను ఆవిష్కరించి గీతాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కూకట్ పల్లి సిఐ కెవి సుబ్బారావు, ఎస్సై చంద్రశేఖర్ పాల్గొన్నారు. సిఐ, ఎస్ఐ కు రామకృష్ణ వెల్ఫేర్ కమిటీ మేమంటూ, సీట్లు అందజేశారు. అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి మాట్లాడుతూ మా కాలనీలో ప్రతి సంవత్సరం జెండా కార్యక్రమము కాలనీవాసులు, కమిటీ సభ్యులు సమక్షంలో ఘనంగా నిర్వహించుకుంటామని అన్నారు. నిర్వహించుకు ున్నాం. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఎస్ శ్రీధర్ రావు, జి ప్రసాద్, లక్ష్మీనారాయణ, శ్రీనివాస్ రెడ్డి, పురుషోత్తం, నరేందర్ రెడ్డి, శ్రీనివాసరావు, సుధాకర్, కిషోర్, సునీల్ పటేల్, వెంకటేశ్వరరావు, రాఘవేందర్, సూర్యనారాయణ, కేవీ రావు తదితరులు పాల్గొన్నారు.



పడకల్ గ్రామ పంచాయతీ వద్ద జాతీయ పతాకాన్ని ఎగురవేస్తున్న సర్పంచ్ దోకూరి సునీత ప్రభాకర్ రెడ్డి

## గణతంత్ర దినోత్సవ వేడుకలలో జాతీయ జెండాను ఆవిష్కరించిన నేమూరి శంకర్ గౌడ్



**కూకట్ పల్లి, జనవరి 26 (ప్రజా జ్యోతి) :** కూకట్‌పల్లి నియోజకవర్గం, కెపిహెచ్‌బి కాలోని 5వ ఫేస్ తెలంగాణ జనసేన పార్టీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ నేమూరి శంకర్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై 77వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా జనసైనికులు, వీర మహిళల సమక్షం లో జాతీయ జెండా ఆవిష్కరించారు. అనంతరం పారిశుద్ధి కార్మికులను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు రాధారం రాజలింగం, ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్, మచ్చ సుధాకర్, శిరీష, వివిధ నియోజకవర్గా నాయకులు, జనసైనికులు, విరమహిళలు పాల్గొన్నారు.

## నాగరకుంట గ్రామ పంచాయతీలో జాతీయ జెండా ఎగురవేసిన గ్రామ సర్పంచ్ పాలమాకుల మల్లయ్య

### - గ్రామ సర్పంచ్ పాలమాకుల మల్లయ్య

**షాబాద్ జనవరి 26(ప్రజా జ్యోతి)** షాబాద్ మండల పరిధిలోని నగరకుంట గ్రామం లో 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని నాగరకుంట గ్రామపంచా యతీ కార్యాలయంలో జాతీయ జెండాను గ్రామ సర్పంచ్ పాలమాకుల మల్లయ్య ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ పాలమాకుల మల్లయ్య మాట్లాడుతూ.... గ్రామ పంచాయతీ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించే భాగ్యం కల్పించిన నాగర కుంట గ్రామ ప్రజలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. గ్రామ ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ... భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన ఈ ప్రత్యేక దినాన్ని పురస్కరించుకుని ప్రజలకు రాజ్యాంగ విలు వలు, హక్కులు, కర్తవ్యాలపై అవగాహన కార్యక్రమాలు చేయాలని అన్నారు. దేశ ఏకత్వం , ప్రజా స్వామ్య పరిరక్షణ, అవినీతి రహిత సమాజ నిర్మాణంలో ప్రతి పౌరుడి బాధ్యతగా ముందుకు సాగాలి అన్నారు. ఈ కార్యక్రమంలో... ఉప సర్పంచ్ బుగ్గారాములు , వేంకటయ్య ,మాసయ్య , నర్సింలు, ఎర్రగుంట మహేష్ , అశోక్ ,యాదమ్మ ,భాస్కర్ ,సాయి ప్రసాద్, లక్ష్మి మరియు గ్రస్తులు తదితరులు .

# అంతర్రాష్ట్ర దొంగల ముఠా గుట్టురట్టు

### - డీసీఎం, జనరేటర్ ను దొంగిలించిన ఇద్దరు వ్యక్తులు అరెస్ట్...వాహనం స్వాధీనం




**బాలానగర్, జనవరి 26 (ప్రజా జ్యోతి) :** నగరంలో వరుస చోరీలకు పాల్పడుతున్న అంతరాష్ట్ర దొంగల ముఠాను బాలానగర్ పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. నిందితుల నుంచి రూ. 3.5 లక్షల విలువైన డీసీఎం వాహనంతో పాటు జనరేటర్?ను స్వాధీనం చేసుకున్నట్లు బాలానగర్ ఏసీపీ నరేష్ రెడ్డి వెల్లడించారు. సోమవారం బాలానగర్ పోలీస్ స్టేషన్?లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన సీఐ నర్సింహారాజు, డిఐ సక్రమ్, ఎస్ఐ సరితా రెడ్డి తోకలిసి కేసు వివరాలను తెలియజేశారు. ఈ నెల 18న బాలానగర్ ఐడీపీఎల్ హట్స్ సమీపంలోని ప్రహ్లాద్ టింబర్ డిపో పార్కింగ్ స్థలంలో నిలిపి ఉంచిన డీసీఎం (ఋా10దీఱ2015) చోరీకి గురైంది. వాహన యజమాని యూసఫ్ బాబా ఈ నెల 21న విషయాన్ని గమనించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న క్రైమ్ పోలీసులు వెంటనే రంగంలోకి దిగారు.

**సాంకేతిక ఆధారాలతో నిందితుల వేట:**

సీసీటీవీ ఫుటేజ్, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి పోలీసులు దర్యాప్తు చేపట్టారు. సుమారు 350 కిలోమీటర్లు దాదాపు 225 సీసీటీవిలు పరిశీలించి నిందితులు కర్ణాటకలోని బసవకళ్యాణ్? ప్రాంతానికి చెందిన వారిగా గుర్తించారు. వారి కదలికలపై నిఘా ఉంచి, నిందితుల నివాస స్థావరంపై దాడి చేసి అదుపులోకి తీసుకున్నారు. విచారణలో భాగంగా, దొంగిలించిన డీసీఎం మహారాష్ట్రలోని లాతూర్ జిల్లా, కోరేలి గ్రామంలో దాచినట్లు నిందితులు అంగీకరించారు. పోలీసులు ఈ కేసులో ఇద్దరు నిందితులను అరెస్ట్ చేశారు. మహమ్మద్ ఖదీర్ (35), మహమ్మద్ తాజుద్దీన్ (42) మరో ఇద్దరు నిందితులు దిగ్య, ఫాకరుద్దీన్ ప్రస్తుతం పరారీలో ఉన్నారని, వారి కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేశామని ఏసీపీ తెలిపారు. నిందితులను రిమాండ్?కు తరలించినట్లు ఆయన పేర్కొన్నారు. సమర్థవంతంగా పనిచేసి నిందితులను పట్టుకున్న క్రైమ్ బృందం ఏఎస్ఐ హనుమయ్య, పీసీలు కృష్ణ, ఇఫతేకర్, శ్రీనివాస్, జకీర్ లను ఈ సందర్భంగా ఏసీపీ అభినందించి నగదు పురస్కారాలు అందించారు.

## ఎంతోమంది మహానుభావుల త్యాగాల ఫలితమే ఈ గణతంత్ర దినోత్సవం

### -మైలార్దేవుపల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి

### మైలార్దేవుపల్లి డివిషన్?లో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

### కాటేదాన్ లోని బిజెపి కార్యాలయ వద్ద జాతీయ జెండా ఎగరవేసిన కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి



**రాజేంద్రనగర్, జనవరి 26 (ప్రజా జ్యోతి)** ఎంతోమంది మహానుభావుల త్యాగాల ఫలితమే ఈ గణతంత్ర దినోత్సవం అని మైలార్దేవుపల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం మైలార్దేవుపల్లి డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో "77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మైలార్దేవుపల్లి డివిజన్ కాటేదాన్లోని బిజెపి పార్టీ కార్యాలయంలో డివిజన్ అధ్యక్షుడు పాండు యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో కార్పొరేటర్ తోకల శ్రీనివాసరెడ్డి పాల్గొని జెండా ఆవిష్కరించారు. అనంతరం డివిజన్లోని పలు ప్రాంతాలలో రాజీవ్ గృహకల్ప, పింక్ కాలనీ,ఆనంద్ నగర్, నేతాజీ నగర్ చౌరస్తా, శిశు మందిర్ స్కూల్లో, బాబుల్ రెడ్డి నగర్ లో నిర్వహించిన గణతంత్ర వేడుకలకు ముఖ్యఅతిథిగా డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతోమంది మహానుభావులు స్వాతంత్రం కోసం తమ ప్రాణాలను సైతం అర్పించి మన దేశానికి స్వాతంత్రం సాధించి పెట్టారన్నారు. ఎంతోమంది మహానుభావుల త్యాగ ఫలితమే ఈ గణతంత్ర దినోత్సవం అన్నారు. ప్రతి ఒక్కరం ఆ మహానుభావుల ఆశయ సాధనకు వారి సిద్ధాంతాలకు అనుగుణంగా వారి అడుగుజాడల్లో వారి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు నిరంతరం కృషి చేయాలని కార్పొరేటర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు రావుల భాస్కర్, బుచ్చి రెడ్డి, మాజీ అధ్యక్షుడు అడికే జనార్ధన్, శ్రీకాంత్ రెడ్డి, బబ్లూ, మధుసూదన్ రెడ్డి, బాబు, రమణ రాజా వర్ధన్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, రమేష్ రెడ్డి, ప్రభుదాస్ , మజార్ భాయ్, పృధ్వీరాజ్, జగన్,శంకర్ రెడ్డి, రాజ్ కుమార్, అమర్, రామ రావు, అంజమ్మ ?, బొల్ల రామకృష్ణ, యాదగిరి, సునీల్, శివ, సచిన్, షకీల్, గోవర్ధన్, దినకర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యానికి ప్రతీకగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

### -బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మంచర్ల శ్రీనివాస్

### - శంషాబాద్ లో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**రాజేంద్రనగర్, జనవరి 26 (ప్రజా జ్యోతి)** గణతంత్ర దినోత్సవం భారతదేశ ప్రజాస్వామ్యానికి ప్రతీకగా నిలుస్తుందని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మంచర్ల శ్రీనివాస్ అన్నారు. రంగారెడ్డి జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ శంషాబాద్ మండల అధ్యక్షుడు మోహన్ రావు ఆధ్వర్యంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు అనంతరం జాతీయ జెండాను మండల అధ్యక్షుడు మోహన్ రావు ఆవిష్కరించారు. కొత్వాల్ గూడ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో శంషాబాద్ బస్టాండ్ వద్ద నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకలలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుల పోరాట ఫలితంగా ప్రపంచంలోనే భారతదేశం గొప్ప ప్రజాస్వామ్య వ్యవస్థగా అన్నారు. ప్రజలే పాలకులుగా మారిన దేశంగా నిలిచిందని అభిప్రాయపడ్డారు. భారత రాజ్యాంగం అమలైన రోజుతోపాటు ప్రజాస్వామ్యం, న్యాయం, స్వేచ్ఛ, ఐక్యత, యువత ప్రేరణ, జాతీయ గర్వం వంటి ఎన్నో అంశాలను గణతంత్ర దినోత్సవం ప్రతిబింబిస్తుందని చెప్పారు. మన గొప్ప ప్రజాస్వామ్య వ్యవస్థలో హక్కులతోపాటు బాధ్యతలు కూడా ఉంటాయనే విషయాన్ని అన్ని వర్గాల ప్రజలు గ్రహించాలని కోరారు. గణతంత్ర దినోత్సవం రోజున భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ సేవలు, స్వాతంత్ర సమరయోధుల సేవలను స్మరిం చుక ొని వారు చూపిన మార్గంలో పయనించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మంచర్ల శ్రీనివాస్,కొలన్ ప్రదీప్ రెడ్డి, మండల అధ్యక్షుడు మంచాల మంచర్ల మోహన్ రావు,నాయకులు బుచ్చిరెడ్డి, రాజేందర్,కొనమొల శ్రీనివాస్,వెంకట్ రెడ్డి, మల్లేష్ ముదిరాజ్,రాచమళ్ళ జయసింహ, పరంధాములు, హన్మంత్ ముదిరాజ్, నరేందర్ పంతులు,రమేష్ రాథోడ్,వీరాచారి తదితరులు పాల్గొన్నారు.

### ఆరోహణ్ 2026 -- శ్రీ త్రివేణి పాఠశాల 38వ వార్షికోత్సవ వేడుకలు

**శ్రీ త్రివేణి పాఠశాల తన 38వ వార్షికోత్సవాన్ని చాంపాపేటలోని మినర్వా గార్డెన్స్ లో అత్యంత ఉత్సాహభరితంగా మరియు ఘనంగా నిర్వహించింది.**



# ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**కేశంపేట జనవరి 26 (ప్రజా జ్యోతి)** 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని .కేశంపేట పోలీస్ స్టేషన్లో .మహాత్మా గాంధీ . జవహర్లాల్ నెహ్రూ. చిత్రపటాలకు పూలమాలలు వేసి. సిఐ నరహరి జాతీయ జెండా పథకావిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు సిఐ నరహరి మాట్లాడుతూ.భారత. రాజ్యాంగం 1950 జనవరి 26వ తేదీన అమలుకు వచ్చిన చారిత్రక సందర్భాన్ని గౌరవిస్తూ ప్రజలకు మరింత సన్నిహితంగా ఉండాలని సందేశాన్ని ఈ వేడుకల ద్వారా తెలిపారు శాంతి భద్రతల పరిరక్షణతో పాటు ప్రజలకు సేవ చేయడంలో ఎల్లప్పుడు ముందు ఉండాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఎస్సై రాజకుమార్. ఏ ఎస్ ఐ. నర్సింలు. శ్రీనివాస్ రెడ్డి. సిబ్బంది. పాల్గొన్నార. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో రవిచంద్ర కుమార్ ఎంపీ ఓ కిష్టయ్య కార్యాలయ సిబ్బంది మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి జాతీయ పథకాన్ని ఎగరవేశారు అదేవిధంగా తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ రాజేందర్ రెడ్డి కార్యాల సిబ్బంది పాల్గొని.జెండా ఆవిష్కరణ గావించారు ఈ కార్యక్రమంలో కేశంపేట సర్పంచ్ బొజ్జం సంతోష శ్రీశైలం తోపాటు వార్డు సభ్యులు ప్రజలు పాల్గొన్నారు



## స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, హైదరాబాద్ స్థానిక ప్రధాన కార్యాలయం, 77వ గణతంత్ర దినోత్సవాన్ని "150 సంవత్సరాల వందేమాతరం" అనే థీమ్ తో జరుపుకుంది



**, హైదరాబాద్** చీఫ్ జనరల్ మేనేజర్ రాధాకృష్ణన్,ాూ ప్రాంగణంలోని నార్తర్న్ లాన్స్ లో జాతీయ జెండాను ఆవిష్కరించారు. రాధాకృష్ణన్ అందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు మరియు శుభాకాంక్షలు తెలిపారు మరియు పరిశ్రమలో రాణించాలనే ప్రధానమంత్రి పిలుపు మరియు "శ్రేష్ఠత ఒక అలవాటు" అనే తత్వశాస్త్రం నుండి ప్రేరణ పొందారు, హైదరాబాద్ సర్కిల్ ఈ మనస్తత్వాన్ని ప్రతిరోజూ రూపొందించాలని ాూ బృందాన్ని కోరారు. స్థానిక ప్రధాన కార్యాలయం మొత్తం సర్కిల్ కు స్వరాన్ని నిర్దేశిస్తుందని ఆయన నొక్కి చెప్పారు. శాఖలు,ాూవీలు, జ్నూలు వంటి మా అన్ని టచ్ పాయింట్ లలో, "ఉత్తమ వినియోగదారు బ్యాంక్"గా యొక్క ప్రపంచ ఖ్యాతిని కస్టమర్ అనుభవించేలా చేయాలి. తెలంగాణ అంతటా ప్రతి జిల్లాలో బ్యాంకు మార్కెట్ వాటాను 1% పెంచాలనే చైర్మన్ వ్యూహాత్మక దృష్టిని సాధించడానికి అవసరమైన ప్రాథమిక చోదక శక్తి సంస్కృతిలో ఈ మార్పు. 1,258శ్రీ ఎస్.రాధాకృష్ణన్ కూడా కఠినమైన సామర్థ్యాన్ని మరియు మౌలిక సదుపాయాల డౌన్?టైమ్?కు ఎటువంటి సహనాన్ని పాటించకూడదని ఆదేశించారు, ాూజూ,ాూవీలు మొదలైన వాటి నుండి పాస్?బుక్ ప్రింటర్ల వరకు లోపభూయిష్ట యంత్రాలు సిబ్బంది ఉత్పాదకతను నేరుగా తగ్గిస్తాయని గుర్తించారు. జ్నూలు, కాంటాక్ట్ సెంటర్, యోనో, దీ మొదలైన ప్రత్యామ్నాయ మార్గాలకు సాధారణ లావాదేవీలను దూకుడుగా మార్చాలని ఆయన పిలుపునిచ్చారు, 1,200 శాఖలతో పోలిస్తే ఈ సర్కిల్?లో 6,000 కంటే ఎక్కువ సంయుక్త జ్నూలు మరియుాూవీలు ఉన్నాయని ఆయన హైలైట్ చేశారు. దీనికి మద్దతుగా,ాూవీలకు 95-98% అప్ టైమ్ లక్ష్యాన్ని నిర్దేశించారు మరియు జ్నూలు పేరుకు మాత్రమే "యాక్టివ్"గా ఉండకుండా, కస్టమర్లకు అధిక విలువ మరియు సంక్లిష్ట సేవలను అందించడానికి బ్రాంచ్ సిబ్బందిని ఖాళీ చేయడానికి వాల్యూమ్ ను నిర్వహించడం ద్వారా తమకు తాముగా ఆదాయాన్ని ఆర్జించాలని శాఖలకు సూచించారు.తన ప్రసంగాన్ని ముగించిన శ్రీ ఎస్. రాధాకృష్ణన్ "360-డిగ్రీల వృత్తి నైపుణ్యం" మరియు నైతిక అప్రమత్తత యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. కుటుంబం" సంస్కృతికి సహోద్యోగులు మరియు సబార్డినేట్ లను సాధారణంగా ఉన్నతాధికారులకు కేటాయించిన మర్యాదతో వ్యవహరించడం అవసరమని ఆయన నొక్కి చెప్పారు. ఇంకా, అతను మోసం సమస్యను ప్రస్తావించాడు, "ఏదో చూడండి, ఏదైనా చెప్పండి" విధానాన్ని మరియు బ్యాంకు వ్యవస్థలకు ఖచ్చితంగా కట్టుబడి ఉండాలని కోరాడు. కార్యాచరణ సామర్థ్యాన్ని అధిక నైతిక ప్రమాణాలతో కలపడం ద్వారా, సర్కిల్ దాని వృద్ధి లక్ష్యాలను విజయవంతంగా సాధిస్తుందని అతను ముగించాడు. ఎస్. రాధాకృష్ణన్ తన ప్రసంగాన్ని ముగించి, "360-డిగ్రీల వృత్తి నైపుణ్యం" మరియు నైతిక అప్రమత్తత యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. కుటుంబం" సంస్కృతికి సహోద్యోగులు మరియు సబార్డినేట్లను సాధారణంగా ఉన్నతాధికారులకు కేటాయించిన మర్యాదతో చూసుకోవాలని ఆయన నొక్కిచెప్పారు. ఇంకా, అతను మోసం సమస్యను ప్రస్తావించాడు, "ఏదో చూడండి, ఏదో చెప్పండి" విధానాన్ని మరియు బ్యాంకు వ్యవస్థలకు ఖచ్చితంగా కట్టుబడి ఉండాలని కోరాడు. కార్యాచరణ సామర్థ్యాన్ని అధిక నైతిక ప్రమాణాలతో కలపడం ద్వారా, సర్కిల్ దాని వృద్ధి లక్ష్యాలను విజయవంతంగా సాధిస్తుందని ఆయన ముగించారు.గణతంత్ర దినోత్సవ కార్యక్రమంలో జనరల్ మేనేజర్లు, సీనియర్ ఎగ్జిక్యూటివ్ లు, బ్యాంకు సిబ్బంది మరియు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. దేశభక్తి గీతాలు, నృత్యాలు మరియు ఇతర ప్రదర్శనలతో సమావేశాన్ని ఉత్సాహపరిచిన సిబ్బంది సభ్యుల సాంస్కృతిక ప్రదర్శనతో కార్యక్రమం ముగిసింది. క్రీడలు, విద్యావేత్తలు మరియు కళల యొక్క వివిధ విభాగాలలో రాణించిన సిబ్బంది వార్డులను సత్కరించారు. అలాగే, బ్యాంక్ ఆర్మ్ గార్డ్ లను వారి ఆదర్శప్రాయమైన పనితీరు మరియు వారి విధుల నిర్వహణలో నిబద్ధతకు సత్కరించారు.

## తిరుమల నగర్ కాలనీ నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక..

### - అధ్యక్షుడిగా పాదుపునూరి మల్లేష్ గౌడ్..

**కాప్రా, జనవరి 26 (ప్రజాజ్యోతి)** భారత 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉప్పల్ నియోజకవర్గం హెచ్.బి కాలని డివిజన్ తిరుమల నగర్ కాలనీ సంక్షేమ సంఘం సర్వసభ్య సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాలనీలోని 120 మంది సభ్యులు హాజరై, ప్రస్తుత కమిటీ చేపట్టిన అభివృద్ధి పనులపై సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం రాబోయే రెండేళ్ల కాలానికి (2026-28) నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. న్యాయ సలహాదారులు శ్రీనివాస్, చంద్రశేఖర్, కిషోర్ పర్యవేక్షణలో ప్రకటించిన నూతన కమిటీ అధ్యక్షుడు పి. మల్లేష్ గౌడ్, ఉపాధ్యక్షులు బి.డి. దాస్, కరుణాకర్, ప్రధాన కార్యదర్శి అమరేంద్రబాబు, కోశాధికారి సుజాత, సంయుక్త కార్యదర్శులు శివ ప్రసాద్, కృష్ణమోహన్, ఆర్గనైజింగ్ సెక్రటరీ టి. శేఖర్, జి. వెంకటేష్, కాలనీ సలహాదారులుగా ముత్యం వెంకన్న గౌడ్, డి.ఎల్. ప్రసాద్, ఎం. శ్రీనివాసరావు, సత్యనారాయణ, నారాయణ రావు, సదానందం, కార్యాలయ ఇన్చార్జిలు జైపాల్, శ్రీనాథ్, శ్రీనివాసరావు. సాంస్కృతిక విభాగం శశికళ, ఎండీ రఫీక్, శ్రీవాణి, రామచంద్ర రెడ్డి. కార్యవర్గ సభ్యులు రంగ సాయి, జయశంకర్, రవి ప్రభు, మురళి శ్రీధర్, విజయేందర్ రెడ్డి, శైలజ, విజయలక్ష్మి, నాగిన్, సుబ్బలక్ష్మి, సరిత, సుమతిలను నియమించారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ.. కాలనీవాసుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా మౌలిక సదుపాయాల కల్పన, భద్రత, పారిశుధ్యం మెరుగు పరచడమే లక్ష్యంగా పని చేస్తామన్నారు. గణతంత్ర వేడుకల వేళ ఈ





ఎన్నిక జరగడం పట్ల కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు.

## రిపబ్లిక్ డే సందర్భంగా విద్యార్థులకు విద్యా సామగ్రి పంపిణీ

### - సొంత నిధులతో స్కూల్ బ్యాగులు, నోట్ బుక్స్ అందజేసిన మాజీ సర్పంచ్ ధవల్గారి గోపాల్ రెడ్డి



చేవెళ్ల జనవరి 26(ప్రజా జ్యోతి): గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు పామెన మాజీ సర్పంచ్ ధవల్గారి గోపాల్ రెడ్డి సొంత నిధులతో స్కూల్ బ్యాగులు, నోట్ బుక్స్, ఇతర విద్యా సామగ్రిని పంపిణీ చేశారు. పేద విద్యార్థులకు విద్యా ప్రోత్సాహం అందించి వారి చదువుకు తోడ్పాటు ఇవ్వాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా గోపాల్ రెడ్డి మాట్లాడుతూ.. విద్యే భవిష్యత్తుకు పునాది అని పేర్కొంటూ, ప్రతి విద్యార్థి కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే వి డి దివానా, ఉపాధ్యాయులు అనురాధ, వాసంతి , ఎర్ర గోపాల్ యాదవ్, విజయ్ కుమార్, యాదయ్య గౌడ్, కృష్ణమోహన్, కరుణాకర్ రెడ్డి, విద్యార్థులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లమ్మ దేవాలయ నిర్మాణంకై తహసీల్దారుకు వినతి



**తలకొండపల్లి జనవరి26 (ప్రజాజ్యోతి):** తలకొండపల్లి మండల కేంద్రములో ఈశాన్యంలో ఉన్న కాళికాదేవి గుట్ట ప్రాంతంలో ఎల్లమ్మ దేవాలయం నిర్మాణంకై సోమవారం స్థానిక సర్పంచ్ కటికెల శేఖర్ యాదవ్ ఆధ్వర్యంలో తహసీల్దారు రమేష్ కు వినతిపత్రం అందజేసినారు.కాళికాదేవి గుట్ట ప్రాంతంలోని ప్రభుత్వ స్థలంలో గతంలో పురాతన దేవాలయాలు ఈదమ్మ,సాకలి మండెల్, ఎల్లమ్మ దేవాలయాలు ఉన్నట్లు స్థానికులు తహసీల్దారుకు వివరించారు.చిన్నపాటి విస్తీర్ణంలో ఉన్న ఎల్లమ్మ దేవాలయాన్ని ప్రజలకు అనుగుణంగా పెద్ద విస్తీర్ణంలో నిర్మాణం చేయడానికి తహసీల్దారు ఫర్మీషన్ ఇవ్వాలని తహసీల్దారును నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లలితజ్యోతయ్య,ఉప సర్పంచ్ నూకం కోటేశ్వర్,నాయకులు రవి గౌడ్,వెంకటేష్,కుమార్,అంజయ్య, వెంకటయ్య,యాదయ్య,జంగయ్య,విట్టల్ తదితరులు ఉన్నారు.

## గ్రామాన్ని అభివృద్ధి చేసిన మాజీ సర్పంచ్ కాసుల సురేష్ ను సన్మానించిన సిరిగిరిపురం గ్రామానికి చెందిన యువకులు



**మహేశ్వరం, జనవరి 26,(ప్రజా జ్యోతి)** 2019 నుండి 2024 వరకు పలు అభివృద్ధి కార్యక్రమాలు పూర్తిచేసి మండల ,జిల్లా, జాతీయ ఉత్తమ అవార్డు ను గ్రామానికి తీసుకువచ్చిన సందర్భంగా గ్రామ మాజీ సర్పంచ్ కాసుల సురేష్ కి ధన్యవాదాలు తెలియజేస్తూ భారత గణతంత్ర దినోత్సవ సందర్భంగా సిరిగిరిపురం యువకులు అందరూ కలిసి ఘనంగా సన్మానించారు. గ్రామాన్ని మహేశ్వరం మండలంలో అన్ని గ్రావాల కన్నా అద్భుతంగా అభివృద్ధి చేయడంలో మాజీ సర్పంచ్ సురేష్ విజయం సాధించారని నిరంతరం గ్రామాన్ని అభివృద్ధి చేయడమే తపనగా కష్టపడుతూ అందరితో కలిసి మెలిసి ఉంటూ అందరి సహకారం తీసుకుంటూ గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేశా రని గ్రామ యువకులు సురేష్ ను అభినందించారు. గణతంత్ర శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రతిపక్షంలోనూ ప్రజా సమస్యలపై దృష్టి సాధించి ప్రజా సమస్యల పరిష్కరించడం తనవంత కృషి చేయాలని గ్రామ యువకులు కోరారు.

## దుర్గం చెరువు గ్రామంలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు.



**మోమిన్ పేట జనవరి 26 (ప్రజా జ్యోతి)** మోమిన్ పేట మండల పరిధిలోని దుర్గం చెరువు గ్రామంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలోగ్రామ సెక్రెటరీ సుప్రియ జయంతి జెండాను ఎగరవేయడం జరిగింది గ్రామ సర్పంచ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి తొలి ఏసీ మహిళ సర్పంచి లావణ్య మోహన్ దుర్గం చెరువు గ్రామ ప్రజలందరికీ నాకు కల్పించిన ఈ అవకాశాన్ని బట్టి గ్రామ ప్రజలందరికీ నాయొక్క హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు అనంతరం ఆమె మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుల త్యాగాలను స్మరిస్తూ రాజ్యాంగ ప్రాముఖ్యతపై వివరించారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను, బాధ్యతలను ప్రతి పౌరుడు పాటించాలని సూచించారు దేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరు భాగ్యస్వాములు కావాలని పిలుపునిచ్చారు. గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను అంబేద్కర్ యువజన సంఘం నాయకులు సంఘ సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్లు అంబేద్కర్ యువజన సంఘం నాయకులు సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ప్రశంస పత్రాన్ని అందుకున్న మోమిన్ పేట ఎస్ఐ అరవింద్



**మోమిన్ పేట జనవరి 26 (ప్రజా జ్యోతి)** మోమిన్ పేట ఎస్ఐ అరవింద్ ఉత్తమ ప్రశంస పత్రం సోమవారం అందుకున్నారు. 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఉత్తమ ఉద్యోగులకు ఇచ్చే అవార్డులో భాగంగా విధి నిర్వహణలో అత్యుత్తమ ప్రతిభ కనపర్చిన మోమిన్ పేట ఎస్ఐ అరవింద్ కు కలెక్టర్ ప్రతిక్ జైన్, ఎస్పీ స్నేహమోహారా ప్రశంస పత్రాన్ని అందించారు. పలువురు అధికారులు ఎస్సై కి శుభాకాంక్షలు తెలిపారు

## చిన్న కోల్కొంద గ్రామంలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు.



**మోమిన్ పేట జనవరి 26 (ప్రజ జ్యోతి)**ొామిన్ పేట మండల పరిధిలోని చిన్న కొల్కోంద గ్రామంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు గ్రామ సర్పంచ్ బసేట్టి విశాల సంగమేశ్ గ్రామపంచాయతీ కార్యాలయావరణలో జాతీయ జెండా ఆవిష్కరించి గ్రామ ప్రజలందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుల త్యాగాలను స్మరిస్తూ రాజ్యాంగ ప్రాముఖ్యతపై వివరించారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను, బాధ్యతలను ప్రతి పౌరుడు పాటించాలని సూచించారు దేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరు భాగ్యస్వాములు కావాలని పిలుపునిచ్చారు. గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని చిన్నారులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి పలవురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కార్యదర్శి సుమిత్ర, స్కూల్ సిబ్బంది, ఉప సర్పంచ్ రామచంద్రయ్య, వార్డు సభ్యులు యాదవ రెడ్డి, రత్నమ్మ, తుల్జామా, గ్రామ పెద్దలు హనుమంత్ రెడ్డి, బాగన్న, యువకులు, విద్యార్థులు, తదితరులు

# విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ

### - 29 మంది పోలీసు అధికారులు, సిబ్బందికి ప్రశంసా పత్రాలు





**వికారాబాద్ ప్రతినిధి, జనవరి 26(ప్రజా జ్యోతి):** విధి నిర్వహణలో విశేష ప్రతిభ ప్రదర్శించిన పోలీసు అధికారులు, సిబ్బందిని ప్రోత్సహించాలనే ఉద్దేశంతో వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఇరవై తొమ్మిది మంది పోలీసు అధికారులు, సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందజేశారు. జిల్లా కలెక్టర్ జిల్లా పోలీసు అధికారి సంయుక్తంగా ఈ ప్రశంసా పత్రాలను ప్రదానం చేశారు. ఈ గౌరవాన్ని పొందిన వారిలో ధారూర్ సర్కిల్ ఇన్?స్పెక్టర్ సి హెచ్. రఘురాములు, మోమిన్?పేట్ ఉప నిరీక్షకుడు ఎం. అరవింద్ ప్రముఖులు. జిల్లా పోలీసు కార్యాలయం నుండి సీనియర్ సహాయకులు మొహమ్మద్ అయూబ్, ఎం. సాయి ప్రసాద్, అలాగే సమాచార సాంకేతిక విభాగానికి చెందిన ఎం. కేశవులు తమ సేవలకుగాను ప్రశంసలు అందుకున్నారు. జిల్లాలోని వివిధ ప్రత్యేక విభాగాల నుండి జి. కృష్ణ (జిల్లా నేర సమాచారం విభాగం), ఎస్. ప్రమీల, కె. మీన (జిల్లా ప్రత్యేక విభాగం), టి. రామకృష్ణ (ఆధారాల బృందం), ఎం. పార్వతీశం (పోలీస్ కంట్రోల్ రూమ్), పి. చంద్ర శేఖర్ (రవాణా విభాగం)లకు ప్రశంసా పత్రాలు అందజేశారు. సామాజిక సేవలలో భాగంగా భరోసా కేంద్రం సహాయకురాలు జి. హెప్జిబా, ప్రత్యేక బలగం హెడ్ కానిస్టేబుల్ వి. రమేష్ కూడా ఈ గౌరవాన్ని పొందారు. అలాగే, జిల్లాలోని వివిధ పోలీసు స్టేషన్ల పరిధిలో క్షేత్రస్థాయిలో విధులు నిర్వహిస్తూ విశేష సేవలందించిన కానిస్టేబుళ్లు, హెడ్ కానిస్టేబుళ్లలో జమీల్ (చెంగోముల్), రమేష్ వర్మ (కొడంగల్), ఎస్. గోపాల్, ఎండి. జహంగీర్ పాషా (పరిగి), బలరామ్ (మోమిన్?పేట్), నర్సిములు (వికారాబాద్), నరేష్ (ధారూర్), జయవర్ధన్ (క్రైమ్ కంట్రోల్ విభాగం), జె. సాయికృష్ణ యాదవ్ (తాండూర్), బి. అశోక్ కుమార్ (కరంకోట్), ఎం. శ్రీనివాస్ (యాలాల), కె. నాగేంద్ర (బషీరాబాద్)లకు జిల్లా అధికారులు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఇదే కార్యక్రమంలో జిల్లా సాయుధ దళ ప్రధాన కార్యాలయంలో విధులు నిర్వర్తిస్తున్న ఆర్. వెంకటయ్య, శేఖర్, బి. జగ్గమ్మ, యు. సత్యనారాయణలు తమ ఉత్తమ పనితీరుతో ప్రశంసలు అందుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అధికారులు మాట్లాడుతూ, ప్రజలకు మరింత సమర్థవంతమైన సేవలు అందించేందుకు పోలీసు సిబ్బంది ఇదే నిబద్ధతతో విధులు నిర్వహించాలని ఆకాంక్షించారు.

## అగ్గనూర్ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఘనంగా గణతంత్ర వేడుకలు




**యాలాల్ జనవరి 26 ప్రజా జ్యోతి**

యాలాల్ మండలం పరిధిలో అగనూరు జెడ్పి హెచ్ఎస్ పాఠశాలలో ప్రభుత్వ పాఠశాలలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణం జాతీయ జెండాలు, రంగురంగుల అలంకరణలతో శోభాయమానంగా మారింది. ప్రధానోపాధ్యాయులు సుధాకర్ జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతం ఆలపించారు. అనంతరం గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యత, రాజ్యాంగ విలువలు, దేశాభివృద్ధిలో విద్యార్థుల పాత్ర గురించి విద్యార్థులకు వివరించారు. ఈ వేడుకల్లో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. దేశభక్తి గీతాలు, నృత్యాలు, నాటికలు ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశాయి. ముఖ్యంగా దేశభక్తిని చాటే నాటకం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. కార్యక్రమంలో ప్రతిభ చూపిన విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో అగ్గనూరు సర్పంచ్ మంజుల భీమప్ప ఉప సర్పంచ్ ఉప్పరి వెంకటయ్య వార్డు సభ్యులు గ్రామ పెద్దలు యువజన సంఘం నాయకులు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**యాలాల్ జనవరి 26 ప్రజా జ్యోతి** మండలం పరిధిలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాలపన చేస్తూ జండా వందనం చేశారు. ఈ సందర్భంగా స్వీట్లు పంపిణీ చేసి మండల ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఘనంగా నిర్వహించబడ్డాయి. ఎమ్మార్వో కార్యాలయంలో వెంకటస్వామి ఎంపీడీవో కార్యాలయంలో సాయి శ్రీనిజ పోలీస్ స్టేషన్ అవర్ణంలో ఎస్సై విట్టాల్ రెడ్డి విద్యాశాఖ కార్యాలయంలో ఎంఈఓ రమేష్ కేజీబీవీ పాఠశాలలో మంగమ్మ వివిధ హాస్టల్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరింరు ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థల్లో జాతీయ పతాక ఆవిష్కరణ కార్యక్రమాలు నిర్వహించారు. స్వాతంత్ర్య సమరయోధులకు నివాళులు అర్పించారు. విద్యార్థులు దేశభక్తి గీతాలు, సాంస్కృతిక నృత్యాలతో వేడుకలు అకట్టుకున్నాయిఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాజ్యాంగ విలువలను కాపాడుకుంటూ దేశాభివృద్ధికి ప్రతి పౌరుడు బాధ్యతగా పనిచేయాలని పిలుపునిచ్చారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా దేశమంతటా దేశభక్తి వాతావరణం వెల్లివిరిసింది.





## ఆర్టీవో కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

**వికారాబాద్ ప్రతినిధి, జనవరి 26(ప్రజా జ్యోతి):**77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని వికారాబాద్ జిల్లా రవాణా శాఖ అధికారి పి. వెంకట్?రెడ్డి ఆర్టీఓ కార్యాలయ ఆవరణలో జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డా. బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వాన్ని ప్రతిబింబిస్తుందన్నారు. జనవరి 1 నుంచి 31 వరకు జాతీయ రోడ్డు భద్రతా మాసం నిర్వహిస్తున్న నేపథ్యంలో రోడ్డు భద్రతా నియమాలు తప్పనిసరిగా పాటించి ప్రమాదాలను నివారించుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్టీఏ నెంబర్ ఎర్రవల్లి జాఫర్, ఆర్టీఓ సిబ్బంది, ట్రాన్స్?పోర్ట్ కానిస్టేబుల్స్ పాల్గొన్నారు.



# ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

## -మండల కార్యాలయాల్లో రెపరెపలాడిన మువ్వన్నెల జెండా
## -జాతీయ జెండాను ఆవిష్కరించిన పలువురు అధికారులు

**తాండూరు జనవరి 26 ప్రజా జ్యోతి:-** 77వ భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని తాండూరు మండల పరిషత్ కార్యాలయం ఆవరణలోని పలు కార్యాలయాలలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఆయా శాఖల అధికారుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తాండూర్ తహసిల్దార్ కార్యాలయం వద్ద తహసిల్దార్ తారా సింగ్, మండల పరిషత్ కార్యాలయం వద్ద ప్రత్యేక అధికారి యం ఎ సత్తర్, మండల విద్యాధికారి కార్యాలయం వద్ద ఎంఈఓ వెంకటయ్య గౌడ్, మహిళ శిశు సంక్షేమ శాఖ కార్యాలయం వద్ద సూపర్వైజర్ నిర్మల, పంచాయతీరాజ్ కార్యాలయం వద్ద డీ ఈ కృష్ణ జోషి,, అలాగే పలు కార్యాలయాల వద్ద ఆయా శాఖల అధికారులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అది విధంగా మండలంలోని కరణ్ కోట్ అంతారం, మల్కాపూర్, సంగెం కలాన్, గుంత బాసుపల్లి,మిట్ట బాచుపల్లి, ఓగిపూర్, ఖాంజాపూర్, వీరారెడ్డిపల్లి, జినుగుర్తి, ఉద్దాండాపూర్, బెల్కటూరు, చెంద్రవంచ, కొత్లాపూర్, చిట్టి ఘనపూర్, రాంపూర్, తదితర గ్రామాలలో ఆయా గ్రామాలకు చెందిన



సర్పంచులు, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ తరసింగ్ మాట్లాడుతూ భారతదేశానికి ఎంతో పవిత్రమైన దినంగా గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకుంటామని చెప్పారు. దిశా దశ అనే ప్రణాళిక బద్ధమైన రాజ్యాంగాన్ని ఆవిష్కరించిన దినమని చెప్పారు. ఈ విధమైన వరద భేదాలు లేకుండా స్వేచ్ఛాయుతంగా జరుపుకునే పండుగలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు కూడా ఎంతో సంతోషాన్ని కలిగిస్తాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో పలువురు పంచాయతీ కార్యదర్శులు ఉప సర్పంచ్లు, వాడు సభ్యులు ప్రజాప్రతినిధులు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# జాతీయ జెండా ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి



**పరిగి, జనవరి 26 (ప్రజాజ్యోతి):** 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి తన నివాసం వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన నియోజకవర్గ ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ రాజ్యాంగం ప్రసాదించిన హక్కులు, స్వేచ్ఛలను ప్రతి పౌరుడు కాపాడుకోవాలని, దేశ సమగ్ర అభివృద్ధికి అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. దేశ ఐక్యత, సమగ్రతను కాపాడే దిశగా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# జిన్నారం గ్రామంలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు.



**కోటపల్లి, జనవరి 26 (ప్రజ జ్యోతి):** కోటపల్లి మండల పరిధిలోని జిన్నారం గ్రామంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు గ్రామ సర్పంచ్ హుస్సేన్ గ్రామపంచాయతీ కార్యాలయా అవరణలో జాతీయ జెండా ఆవిష్కరించి గ్రామ ప్రజలందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుల త్యాగాలను స్మరిస్తూ రాజ్యాంగ ప్రాముఖ్యతపై వివరించారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను, బాధ్యతలను ప్రతి పౌరుడు పాటించాలని సూచించారు దేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరు భాగ్యస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ హుస్సేన్,ఉప సర్పంచ్ సంపూర్ణ, పంచాయతీ సెక్రటరీ మరియు నర్సిములు,ప్రదీప్, అక్రమ్,నాగలక్ష్మి, చంద్రకళ, రమేష్ ,అమృత మల్లేశం, నర్సిములు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# పరిగిలో ఈవీ టెక్ ఈ- మోటార్స్ ప్రారంభం



**పరిగి, జనవరి 26 (ప్రజాజ్యోతి):** పట్టణంలోని కొడంగల్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన ఈవీ టెక్ ఈ -మోటార్స్ ఈ-బైక్ షోరూంను సోమవారం పరిగి మున్సిపల్ మాజీ కో ఆప్షన్ మెంబర్ అన్వర్ సేట్, 13 వ వార్డు బిఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థి మీర్ తాహెర్ అలీతో కలిసి షోరూం ప్రారంభించారు. ఈ సందర్భంగా షోరూం యజమానికి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ, ఎలక్ట్రిక్ స్కూటర్లు డబ్బులు ఆదా చేయడమే కాకుండా కాలుష్య నివారణకు ఎంతగానో దోహదపడతాయన్నారు. ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉండే ధరల్లో ఈ-బైకులు "ఈవి టెక్" ఈ- మోటర్స్ పరిగి పట్టణంలో లభించడం సంతోషకరమైన విషయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పరిగి పట్టణానికి చెందిన ప్రముఖులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతపై ఆకట్టుకున్న అవగాహన స్కిట్

## - ఆర్టీఒ అధికారులను ప్రశంసించిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

**వికారాబాద్ ప్రతినిధి, జనవరి 26(ప్రజా జ్యోతి):** వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. జిల్లా రవాణా శాఖ అధికారి (ఆర్ టి ఓ)పి. వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా రవాణా శాఖ సిబ్బంది, విద్యార్థులతో నిర్వహించిన అవగాహన స్కిట్ ఉత్తమ ప్రదర్శనగా నిలిచింది. రోడ్డు ప్రమాదాలకు కారణమయ్యే నిర్లక్ష్యాన్ని ఈ స్కిట్ ద్వారా ప్రత్యక్షంగా కళ్లకు కట్టినట్లు చూపించారు. స్కిట్?లో తండ్రి ఇంట్లో లేని సమయంలో తల్లిదగ్గర నుంచి బైక్ తాళం తీసుకుని మైనర్ డ్రైవింగ్ చేసి ప్రమాదానికి గురయ్యే ఘటన, భార్య, భర్త, కుమారుడితో కలిసి బైక్?పై ప్రయాణిస్తుండగా మద్యం సేవించి, మితిమీరిన వేగంతో ఎదురుగా వచ్చిన వ్యక్తి కారణంగా జరిగే ప్రమాదం, కొత్తగా బైక్ కొనుగోలు చేసిన ఆనందంలో లైసెన్స్ లేకుండా మహిళా స్కూల్ విద్యార్థులను తీసుకెళ్లే ప్రమాదకర పరిస్థితులు వంటి అంశాలను ప్రభావవంతంగా ప్రదర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ "రోడ్డు భద్రత మనందరి బాధ్యత. ప్రతి ఒక్కరూ రహదారులపై ప్రయాణించేటప్పుడు



తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి" అని పిలుపునిచ్చారు. రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన కల్పించేలా ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఆర్టీఒ పి. వెంకట్ రెడ్డి ని కలెక్టర్ ప్రత్యేకంగా ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతిజైన్, జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, జిల్లాలోని వివిధ శాఖల అధికారులు, పాఠశాల విద్యార్థులు, విద్యార్థినులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పెద్దేముల్ పంచాయతీ కార్యదర్శికి ఉత్తమ అవార్డు -- జిల్లా కలెక్టర్ ద్వారా ప్రశంస పత్రం అందుకున్న లాలప్ప



**పెద్దేముల్ జనవరి 26 ప్రజా జ్యోతి :-** వికారాబాద్ జిల్లా పెద్దేముల్ పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిసు న్న లాలప్ప కు ఉత్తమ ఉద్యోగ అవార్డు లభించింది. డిబేటవ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరి ంచుకొని వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలలో పెద్దేముల్ పంచాయతీ కార్యదర్శి లాలప్ప కు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అవార్డును అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి లాలప్ప మాట్లాడుతూ గ్రామంలో ప్రజలకు అందుబాటులో ఉండి ప్రభుత్వ సంక్షేమ పథకాలతో పాటు ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా పనిచేసినందుకే తనకు ఈ అవార్డు వచ్చిందని చెప్పారు. ఉన్నత అధికారుల ద్వారా అందుకున్న ఈ అవార్డుతో తనకు మరింత బాధ్యత పెంచిందని గుర్తు చేశారు. దీంతో గ్రామ సర్పంచ్ డివై నర్సింలు, ఉప సర్పంచ్ ప్రసాద్, వార్డు సభ్యులు, గ్రామస్తులు, అభిమానులు శుభాకాంక్షలు చెప్పి అభినందించారు.

# చెన్గెష్ పూర్ రోడ్డుకు మరమ్మత్తులు

## -ప్రయాణికుల రాకపోకలకు ఇబ్బంది కలగకూడదనే చేసాం
## -గ్రామ సర్పంచ్ వై ప్రవీణ్ కుమార్ గౌడ్



**తాండూరు జనవరి 26 ప్రజా జ్యోతి :-** తాండూరు మండలం చెన్గెష్ పూర్ గ్రామానికి వెళ్లే ప్రధాన రోడ్డు గత వర్షాకాలంలో గుంతలుగా ఏర్పడింది. ఇట్టి విషయాన్నీ చెన్గెస్ పూర్ సర్పంచ్ వై ప్రవీణ్ కుమార్ గౌడ్, తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డికి విన్నవించడంతో తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే రోడ్డు మరమ్మత్తు పనులు వెంటనే చేయించుకోవాలనే సూచించినట్లు సర్పంచ్ చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రయాణికులు, ప్రజలకు ఇబ్బంది కలిగే ఎలాంటి పనుల విషయంలో తక్షణమే స్పందించే ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ గూడెపు శ్రీనివాస్,వార్డు సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, బోయిని గుండప్ప, గ్రామస్తులు పాండు గౌడ్, బాలు యాదవ్, పలువురు గ్రామస్తులు ఉన్నారు.

# గణతంత్ర దినోత్సవం సందర్భంగా మహా రక్తదాన శిబిరం

## మార్వాడి యువమంచ్ సేవలు మరవలేనివి.. సర్పంచ్ అమర్నాథ్ రెడ్డి



**యాలాల్ జనవరి 26 ప్రజాజ్యోతి** యాలాలమండలం పరిధిలోని తిమ్మాయిపల్లి గ్రామంలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా తాండూర్ మార్వాడి యువమంచ్? ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలువురు స్వచ్ఛంద రక్తదాతలు ముందుకు వచ్చి రక్తదానం చేసి మానవ సేవకు నిమగ్నమై రక్తదానం ద్వారా అనేక మంది ప్రాణాలను రక్షించవచ్చని,ప్రతి ఆరోగ్యవంతుడు తప్పనిసరిగా రక్తదానం చేయాలని వక్తలు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న గ్రామ సర్పంచ్ అమర్నాథ్ రెడ్డి మాట్లాడుతూ... 77వ గణతంత్ర దినోత్సవం జాతీయ పండుగ రోజున రక్తదానం చేయడం దేశ సేవతో సమానమని అన్నారు. రక్తదాతలకు వైద్య సిబ్బంది ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, ధృవపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్వాడి యువమంచ్ జాతీయ కార్యవర్గ సభ్యులు మన్మోహన్ సార్డా, తాండూరు అధ్యక్షులు అనిల్ సార్డా, కోశాధికారి అరుణ్ సార్డా,రాష్ట్ర ఉపాధ్యక్షులు కిషన్ రాఠి,ఏఎంసీ డైరెక్టర్ రాజు, గ్రామ సర్పంచ్ అమర్ నాథ్ రెడ్డి,గ్రామ పెద్దలు భీమప్ప, యువకులు,మంచ్ సభ్యులు పవన్ సోని, నితిన్ సోమాని, బ్రిజ్ మోహన్ బూబ్, దినేష్ పర్తాని,రమాకాంత్ పండిత్,లక్ష్మీనారాయణ బూబ్, కరణ్ జైన్ తదితరులు

# కొత్త కొల్కోంద గ్రామంలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు.



**మోమిన్ పేట జనవరి 26( ప్రజా జ్యోతి)** మోమిన్ పేట మండల పరిధిలోని కొత్త కొల్కోంద గ్రామంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సర్పంచుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గ్రామ సర్పంచ్ కర్ణం కీర్తి రామకృష్ణ. గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో జాతీయ జెండా ఆవిష్కరించి గ్రామ ప్రజలందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుల త్యాగాలను స్మరిస్తూ రాజ్యాంగ ప్రాముఖ్యతపై వివరించారు రాజ్యాంగం కల్పించిన హక్కులను, బాధ్యతలను ప్రతి పౌరుడు పాటించాలని సూచించారు దేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరు భాగ్యస్వాములు కావాలని పిలుపునిచ్చారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులు పలు సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కార్యదర్శి జనార్ధన్, ఉపసర్పంచ్ మహేందర్ రెడ్డి, వార్డు మెంబర్లు గాందె శంకర్, గాందె నాగమణి, గొల్ల రాజమణి, కాశీం టప్ప, మోముల బిచ్చయ్య, వడ్ల వినోద, బర్లా స్వరూప, స్కూల్ సిబ్బంది, గ్రామ పెద్దలు, పట్లోల నాగేందరప్ప, కర్ణం సుదర్శనం, ప్రజలు, విద్యార్థులు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

# బషీరాబాద్ మండలంలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవం



**బషీరాబాద్ జనవరి 26 (ప్రజా జ్యోతి)** బషీరాబాద్ మండలంలో సోమవారం 77వ గణతంత్ర దినోత్సవం ఘనంగా జరుపుకోవడం జరిగింది బషీరాబాద్ మండల కేంద్రంలో ఎమ్మార్వో తాసిల్దార్ కార్యాలయం ముందు, తాసిల్దార్ సాహిద బేగం, ఎంపీడీవో సంపత్ కుమార్ నందు , పోలీస్ స్టేషన్ నందు ఎస్ఐ నుమాన్ అలీ ?, ఎమ్మార్సీ భవనం నందు ఎంఈఓ డి రాములు బషీరాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ మాధవరెడ్డి,బషీరాబాద్ గ్రామపంచాయతీ నందు సర్పంచ్ వెంకటేష్ మహారాజ్, సమ్మెక్య భవనం నందు వికారాబాద్ జిల్లా అధ్యక్షురాలు జానకి మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ అనిలా బ్రిలియంట్ స్కూల్ శేఖర్, ఓలార్ స్కూల్ కరస్పాండెంట్ రామచంద్ర రెడ్డి, అడ్మినిస్ట్రేషన్ వెంకటరామిరెడ్డి, సొసైటీ కార్యాలయం నందు, బషీరాబాద్ జడ్.పి. హెచ్.ఎస్ పాఠశాల నందు ప్రధానోపాధ్యాయులు జాతీయ జెండా ఆవిష్కరించి జరిగింది. పలు గ్రామాలలో దామర్ చెడ్, ఎక్మాయి, నావల్గా, మైల్వార్, బషీరాబాద్ గ్రామపంచాయతీలో గ్రామ సర్పంచ్ పాఠశాల లో ప్రధానోపాధ్యాయులు జెండా ఆవిష్కరించడం జరిగింది. బషీరాబాద్ మండల కేంద్రంలో ఈ సంవత్సరం పదవ తరగతిలో ఫస్ట్ సెకండ్ థర్డ్ మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు? బహుమతులు ఇస్తామని బషీరాబాద్ సర్పంచ్ వెంకటేష్ మారాజు అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపతాసిల్దార్, రుక్సనా బేగం, ఆర్ ఐ నాగార్జున రెడ్డి, సూపరిండెంట్ విజయ్ కుమారి, సీనియర్ అసిస్టెంట్ షేర్ఖాన్, ఏపీఎం పద్మారావు,మాజీ జెడ్పిటిసి రాకేష్ మహారాజ్, అజయ్ ప్రసాద్, రాజు కులకర్ణి , పోలీస్ సిబ్బంది,యువకులు తదితరులు పాల్గొన్నారు.



# మోడల్ స్కూల్లో విద్యార్థుల ప్రవేశిక పరీక్షలు

**బషీరాబాద్ జనవరి 26 ప్రజా జ్యోతి** బషీరాబాద్ మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ఆదర్శ పాఠశాలఉజూనియర్ కళాశాల బషీరాబాద్ (మోడల్ స్కూల్లో) నందు విద్యార్థినీ,విద్యార్థులు జనవరి 28 నాడు ప్రవేశిక పరీక్షకు దరఖాస్తులు చేసుకోవాలని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఎ. అనిలా ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంలో ఎ. అనిలా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థి తల్లిదండ్రులకు మండల ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ, మోడల్ స్కూల్ పాఠశాలలో విద్యార్థులకు నైపుణ్యం గల ఫిజికల్ టీచర్స్ ఉన్నారు స్పోర్ట్స్ కు సంబంధించిన క్రీడాలు నేర్పించడం జరుగుతుంది. భవిష్యత్తులో విద్యార్థులకు మంచి అవకాశాలు ఉంటాయని పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే ఇంటర్మీడియట్ బాలికలకు హాస్టల్ వసతినీ ఏర్పాటు చేస్తే 10వ తరగతి చదివిన విద్యార్థులు డ్రాప్ అవుట్ తగ్గుతుందని అన్నారు. విద్యార్థిని విద్యార్థులు ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు ఈ నెల 28 లోపు ప్రవేశిక పరీక్షకు దరఖాస్తులు చేసుకోవచ్చని ఉన్నారు. అదేవిధంగా ఇంటర్మీడియట్ మార్కులను బట్టి ప్రవేశిక పరీక్షకు దరఖాస్తు చేసుకోవాలని, ఇంటర్మీడియట్ లో ఎంపీసీ, బైపీసీ,సీఈసీ కోర్సులకు ప్రభుత్వం చేత శిక్షణ పొంది అనుభవంతులైన ఉపాధ్యాయులు ఉన్నారని, ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వం మెరుగైన విద్యను అందిస్తుందని ప్రజలు గమనించి మోడల్ స్కూల్లో పిల్లలను చేర్పించాలని అన్నారు. ఇప్పటికే ఎస్.ఎస్.సి లో 95% ఉత్తీర్ణత సాధించిన ఘనత మాదని, ఈ సంవత్సరం 100% ఉత్తీర్ణత సాధిస్తామని తెలిపారు.



# విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ డిపిఆర్ఓ సిబ్బందికి ప్రశంసా పత్రాలు



**వికారాబాద్ ప్రతినిధి, జనవరి 26(ప్రజా జ్యోతి):** విధి నిర్వాణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన సిబ్బందిని అధికారులను ప్రోత్సహించే క్రమంలో సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలలో పౌర సమాచార శాఖ సిబ్బందిని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందజేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిపిఆర్ఓ చెన్నమ్మ ఇతర సిబ్బంది ఉన్నారు.

# విద్యార్థులకు బహుమతులు అందజేసిన యాటకర్ల శ్రీనివాస్




**పరిగి, జనవరి 26 (ప్రజాజ్యోతి):** గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని వికారాబాద్ జిల్లా పరిగి మండల పరిధిలోని కుదావంద్ పూర్ గ్రామంలో పాఠశాల విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించడం జరిగింది. జెండా ఆవిష్కరణ కార్యక్రమం అనంతరం విద్యార్థులకు బహుమతులను బిజెపి సీనియర్ నాయకులు యాటకర్ల శ్రీనివాస్ అందజేశారు. ఈ సందర్భంగా యాటకర్ల శ్రీనివాస్ మాట్లాడుతూ.. మహనీయుల ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలని అన్నారు. ఎందరో అమరుల త్యాగాల ఫలితంగా భారతదేశానికి స్వాతంత్రం వస్తే, 1950 జనవరి 26న ప్రజలకు స్వేచ్ఛ, హక్కులు రాజ్యాంగం ద్వారా లభించాయని ఆ దినాన్ని గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ యాదయ్య, ప్రధానోపాధ్యాయులు సాయిలు, ఉపాధ్యాయుల విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రైమరీ స్కూల్లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు




**బషీరాబాద్ జనవరి 26 ప్రజా జ్యోతి** బషీరాబాద్ మండల కేంద్రంలో స్టేషన్ వెనుకల ప్రైమరీ స్కూల్లో ఘనంగా77 గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా వికారాబాద్ జిల్లా సమైక్య అధ్యక్షురాలు జానకి, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయు రాలు శోభారాణి టీచర్స్ శిరీష సంగీత ప్రియాంక పల్లవి లలిత యువ నాయకుడు అను ప్రసాద్, శ్రీకాంత్ రాము మబుల్ రత్నకర్ మాసప్ప రాములు అక్రమ్ సంజు ప్రేమ్ అంబు సుందర్ యువకులు తదితరులు పాల్గొన్నారు.